RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 258, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 బుధవారం - 18 - డిసెంబర్ - 2024 , వెల రూ.5/-

## జమిలి 2029లోనే.. చంద్రబాబు పక్కా సేఫ్.. !



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు సేఫ్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జమిలి ఎన్నికల వ్యవహారంపై స్పష్టత వచ్చింది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ నినాదంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టింది. అయితే.. ఈ ప్రకటన తర్వాత.. వైసీపీ పుంజుకునే ప్రయత్నం చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్.. జమిలి వస్తుందని.. పార్టీ నాయకులు రెడీ కావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే కూటమి సర్కారు వైఫల్యాలపై ఆయన నిరసనలకు కూడా పిలుపునిచ్చారు.

## రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు

# కాంగ్రెస్ పుణ్యమే:ప్రధాని మోడీ

- కాంగ్రెస్ ఉద్దేశాలకు ఇది కూడా ప్రత్యక్ష నిదర్శనం.
- తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్ట్ (ఇఆర్‌సిపి)లో జాప్యం కాంగ్రెస్ ఉద్దేశానికి ప్రత్యక్ష దాఖలా
- మోడీ రూ. 46400 కోట్లు విలువ చేసే ఇంధన శక్తి, రోడ్, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- ఒక పరిష్కారం కనుగొనడానికి బదులు కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉంది'




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల పేరిట ఆ పార్టీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటుందని, కానీ వారి కోసం ఏమీ చేయదని, మిగతా..2లో

## జగన్ మీద కోర్టుకు షర్మిల ?



అమరావతి : జగనన్న బాణం అడ్డం తిరిగి చాలా ఏళ్ళు అయింది. ఎదురు తిరిగి అధికారం కూడా దింపేసింది. ఆరు నెలల విపక్షంలో కూడా వైసీపీని టార్గెట్ చేస్తూనే ఉంది. ఏపీసీసీ చీఫ్ హోదాలో షర్మిల నుంచి దూసుకొస్తున్న బాణాలు నేరుగా వైసీపీ మీదకే వస్తున్నాయి. / తన సొంత అన్న జగన్ విషయంలో షర్మిల రాజకీయంగా తేల్చు కోవాల్సిన లెక్కలకూ ఆయనతో వ్యక్తిగతంగా ఉన్న ఆస్తుల వివాదాలకూ మంచి కనెక్షన్ ఉంది. జగన్ ని రాజకీయంగా ఎంత ఇరికిస్తే అంత ఆయన తగ్గుతారని మిగతా..2లో

## 7.3 తీవ్రతతో భారీ భూకంపం.. ధ్వంసమైన భవనాలు..




న్యూఢిల్లీ :పసిఫిక్ ద్వీప దేశం వనౌటు ను భారీ భూకంపం కుదిపేసింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనౌటు తీరంలో మంగళవారం ఉదయం అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలోనే అతిపెద్ద నగరమైన రాజధాని పోర్ట్ విలా కు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో మిగతా..2లో

## శబరిమలలో విషాదం.. ఫ్లైఓవర్‌పై నుంచి దూకి భక్తుడు మృతి



న్యూఢిల్లీ : శబరిమల వద్ద నిన్న ఫ్లై ఓవర్‌పై నుంచి దూకి ఓ భక్తుడు మృతి చెందాడు. మృతి చెందిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన కుమారస్వామి(40)గా గుర్తించారు. ఫ్లైఓవర్‌పై నుంచి ఆ భక్తుడు కిందకు దూకాడు. గాయపడిన అతన్ని ప్రత్యేక చికిత్స కోసం కొట్టాయం మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది.

## ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



అమరావతి : ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యువ వైద్యులకు పిలుపునిచ్చారు. యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

## మూసీలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? : ఎమ్మెల్సీ కవిత


వివరాలు 2లో..

హైదరాబాద్ : మూసీ అభివృద్ధి పేరిట ఆ పరివాహక ప్రాంతంలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్దిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని మిగతా..2లో

# అప్పులపై భట్టి వర్సెస్ హరీశ్...

## ఇద్దరి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు...

### మరోవైపు.. లగచర్ల ఘటనపై అసెంబ్లీ అట్టుడికింది

- లఘచర్లపై చర్చ ప్రారంభించగానే బీఆర్ఎస్ నేతలంతా ఒక్కసారిగా లేచి ఆగ్రహం వ్యక్తం
- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ పెట్టాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్
- దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీటుగా బదులిచ్చారు
- ప్రభుత్వం హయాంలో చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే సభలో శ్వేతపత్రం విడుదల
- సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దని సూచిన




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. రైతుకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు చేతికి సంకెళ్లు వేసుకొని సభకు హాజరయ్యారు. అలాగే.. బ్లాక్ షర్ట్స్ ధరించి నిరసనకు దిగారు. సభలోనూ అదే షర్ట్‌తో కూర్చున్నారు.

## పేర్ని నాని రెండో గోదాముపై కూడా అనుమానాలు ఉన్నాయి.. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు


2లో

అమరావతి : పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. పేర్ని నానికి చెందిన రెండో గోదాములపై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. గోదాముల్లో స్టాక్స్ తగ్గిందని నవంబర్ 27న మచిలీపట్నం జేఎస్ గోడౌన్స్ చెప్పిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. మూడు వేల బ్యాగుల షార్టేజి కనబడుతుందని చెప్పిందన్నారు. గోదాముల్లో మాయమైన ధాన్యానికి ఎంత విలువైతే అంత డబ్బులు చెల్లిస్తామని పేర్ని నాని సతీమణి జయసుధ లేఖ రాశారని తెలిపారు. పేర్ని నానికి చెందిన రెండో గోడౌన్‌పై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఆయన స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు.

## టార్గెట్ 2026..

# పోలవరం ప్రాజెక్టు గడువు

- అక్టోబర్ 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యం
- పోలవరం ప్రాజెక్టు ట్రెండ్ మార్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పోలవరం ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అన్నారు చంద్రబాబు
- కొత్తగా 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి రానుంది


2లో

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం పనుల్లో వేగం పెంచింది. నిర్దిష్ట కాలపరిమితితో ప్రణాళికలు రూపొందించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తూనే ఉన్నారు.

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు


వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరపున ఎంతమంది సభ్యులు ఉంటారో మిగతా..2లో

## ఆ నిర్మాణాలు కూల్చం.. హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు


వివరాలు 2లో..

హైదరాబాద్ : ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో వందలాది మందికి ఊరట లభించిందని చెప్పొచ్చు. హైడ్రా తీసుకున్న నిర్ణయంతో చాలా మందిలో నెలకొన్ని అనుమానాలు తొలగాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేడు మీడియాతో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. కూల్చివేతలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని ఈ సందర్భంగా రంగనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం కాముని చెరువు, మైసమ్మ చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే మాట్లాడుతూ ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. హైడ్రా ఏర్పాటుకాకముందు మిగతా..2లో

## జమిలి 2029లోనే.. చంద్రబాబు పక్కా సేఫ్.. !

మొదటి పేజి తరువాయి

ఇక, జగన్ ప్రకటనతో అందరూ.. జమిలి వచ్చేస్తుందని అనుకున్నారు. 2027-28 మధ్యలోనే అంటే.. కూట మి సర్కారు కాల పరిమితి ఇంకా ఏడాది సమయం ఉందనగానే.. జమిలి ఎన్నికలు వచ్చేస్తాయని అనుకున్నారు. ఇక, వైసీపీ పుంజుకుంటుందని కూడా లెక్కలు వేసుకున్నారు. ఇదే విషయాన్ని మాజీ మంత్రి, ఇటీవల వైసీపీ రాజీనామా చేసిన అవంతి శ్రీనివాసరావు కూడా చెప్పుకొచ్చారు. జమిలి వస్తున్నందునే.. తమ నాయకుడు నిరసనలకు పిలుపునిచ్చారని అన్నారు. కానీ, సీఎం చంద్రబాబు మాత్రం 2019లోనే జమిలి ఎన్నికలు వుంటాయని ఇటీవల చెప్పారు. కానీ, దీనిపై అనేక సందేహాలు ముసురుకున్నాయి. 2019 అయితే.. చంద్రబాబుకు అనుకూలం కాబట్టి(అంటే తన ఐదేళ్ల పాలన సంపూర్ణం అవుతుంది) ఆయన అలా చెప్పారంటూ వ్యాఖ్యానాలు వినిపించాయి. కేంద్రంలోని మోడీ సర్కారు తనకు అనుకూలంగా ఉన్న సమయాన్ని చూసుకుని అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలో 2027-28 మధ్యే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న చర్చ నడిచింది. అయితే.. ఇప్పుడు పార్లమెంటు పరంగా చూసుకుంటే.. జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టిన తర్వాత.. దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తారు. దీనిపై అధ్యయనానికి ఏడాది సమయం ఉంటుంది. ఆ తర్వాత.. రాష్ట్రాలకు తీర్మానాలు చేయాలని సూచనలు చేస్తారు. అనంతరం.. ఉభయ సభల్లోనూ చర్చించి.. రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు మరో రెండేళ్ల సమయం వస్తుంది. అంటే.. మొత్తంగా 2028 చివరి నాటికి ఈ బిల్లు ఆమోదం పొంది .. చట్టంగా మారే అవకాశం కనిపిస్తోంది. కాబట్టి 2029లోనే ఎన్నికలు రానున్నాయని జాతీయ మీడియా వర్గాల చర్చ. దీంతో సీఎం చంద్రబాబు సేఫ్ అయినట్టే కదా.. అంటున్నారు.

## జగన్ మీద కోర్టుకు షర్మిల ?

మొదటి పేజి తరువాయి

అపుడు తాను వ్యక్తిగతంగానూ రాజకీయంగానూ జయించవచ్చు అన్నది షర్మిల మార్క్ వ్యూహం. అందుకే ఆమె ఎందరు చెప్పినా ఎక్కడా తగ్గడం లేదు. జగన్ నే అజెండాగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. జగన్ ని ఏదో విధంగా బదనాం చేయాలని చూస్తున్నారు. ఆమెకు ఇపుడు చేతికి అంది వచ్చిన అస్త్రం అదానీ కేసు. అందులో జగన్ పేరు ఉందని వార్తలు రావడంతో కొన్నాళ్ల పాటు ఏపీలో రాజకీయంగా కలకలం రేగింది. అయితే అది అంతలోనే చప్పబడిపోయింది కూడా. ఇక ఇదే విషయం మీద పార్లమెంట్ లోనూ విపక్షం రచ్చ చేసినా కథ అలాగే ఉంది. అయితే అదానీ వ్యవహారంలో చంద్రబాబు జగన్ మీద కేసులు పెడతారని షర్మిల ఆశించింది. ఆ విధంగా డిమాండ్ చేసింది. కానీ అనుకున్నది జరగలేదు అని అంటున్నారు. అందుకే ఆమె పదే అదే చంద్రబాబుని ఈ కేసు విషయమై ప్రశ్నిస్తున్నారు. జగన్ కి అదానీ కంపెనీల నుంచి 1750 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చారంటూ పెద్ద ఎత్తున వార్తలు వస్తున్న చంద్రబాబు ఎందుకు ఏపీలో అదానీతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం లేదు అని షర్మిల లేటెస్ట్ గా ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. కేవలం తనకు ముడుపులు ఇచ్చారన్న కారణంతోనే జగన్ నాడు ఏపీ ప్రజల మీద 1.5 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని మోపారని ఆమె విమర్శించారు. ఈ విషయంలో చంద్రబాబు వెంటనే విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ విషయంలో వచ్చిన ఆరోపణల నిగ్గు తేల్చాలని కూడా కోరారు. ఒకవేళ చంద్రబాబు అందుకు సిద్ధపడకపోతే మాత్రం తానే కోర్టుకు వెళ్తాను అని ఆమె అల్టిమేట్ గానే ప్రకటించేశారు. ఇక షర్మిల జగన్ మీద ఏకంగా కోర్టుకు వెళ్తాను అంటూ చేసిన ఈ ప్రకటన అయితే రాజకీయంగా చర్చకు తావిస్తోంది. జగన్ సొంత సోదరుడు అయినా ఆమె ఆస్తుల వివాదం మొదలైనప్పటి నుంచి రాజకీయంగా ముందుకు వచ్చారు. అన్న మీదనే పోరాటం సాగిస్తున్నారు. ఇపుడు ఆమె మరింతగా ముందుకు వెళ్ళి జగన్ మీద న్యాయ పోరాటం అని చెబుతున్నారు అంటే ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాలని అంటున్నారు. తన మీద అసత్య కథనాలు ప్రసారం చేశారని రెండు పత్రికల మీద జగన్ పరువు నష్టం దావా వేస్తూ కోర్టుకు వెళ్లారు. మరి ఇదే ముడుపుల భాగోతం మీద షర్మిల కోర్టుకు వెళ్తాను అంటున్నారు. ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా జగన్ చుట్టూనే తన రాజకీయం తిప్పుకుంటూ వస్తున్న షర్మిల ఇపుడు అల్టిమేట్ దూకుడునే చూపించాలని అనుకుంటున్నారు.

## 7.3 తీవ్రతతో భారీ భూకంపం..
## ధ్వంసమైన భవనాలు..

మొదటి పేజి తరువాయి

ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించారు. 7.3 తీవ్రత తర్వాత ఇదే ప్రాంతంలో పలు మార్లు 5.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం ధాటికి ఎత్తైన భవనాలు ఊగిపోయాయి. అనేక భవనాలు, కార్లు దెబ్బతిన్నాయి. పోర్ట్ విలాలోని యూఎస్, యూకే, ఫ్రాన్స్ సహా పలు దేశాల రాయబార కార్యాలయాలు ఉన్న భవనం ధ్వంసమైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ భూకంపం ఘటనలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## శబరిమలలో విషాదం..
## ఫ్లైఓవర్‌పై నుంచి దూకి భక్తుడు మృతి

మొదటి పేజి తరువాయి

సన్నిధానం నుంచి మళికప్పురం వెళ్లే ఫ్లైఓవర్ పై నుంచి భక్తుడు కిందకు దూకాడు. అతడికి మానసిక సమస్యలున్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.శబరిమల ఆదాయం గతేడాది కంటే భారీగా పెరిగింది. ఈ సీజన్‌లో 29 రోజుల్లో 163.89 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తుంది. క్రితంసారి ఇదే సమయంలో రూ.141.13 కోట్లుగా ఉంది. ఈ ఏడాది 22 కోట్లకు పైగా ఆదాయం పెరిగింది. అరవణ(ప్రసాదం) విక్రయం ద్వారా కూడా ఎక్కువ ఆదాయం వస్తుంది. 80 కోట్ల రూపాయలకు పైగా అరవణ అమ్ముడుపోయింది. గతేడాదితో పోలిస్తే కూడా రూ.8 కోట్లకు పైగానే వచ్చాయి. ఈ సీజన్‌లో 29 రోజుల్లో 22 లక్షల మందికి పైగా భక్తులు రాగా, గతేడాది ఇది దాదాపు 18 లక్షలు మంది భక్తులు వచ్చారు.ఈసారి నాలుగు లక్షల మందికి పైగా భక్తులు ఎక్కువ వచ్చినట్లు ట్రావెన్ కోర్ దేవస్వోమ్ బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగినప్పటికీ ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ప్రతి ఒక్కరికీ దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్ల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా అరవణను సరఫరా చేసినట్లు, ఫలితంగా ఆదాయం పెరిగిందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశాంత్ ప్రశంసించారు.శబరిమలకు ప్రస్తుతం ఎలాంటి వాతావరణ హెచ్చరికలు జారీ కాలేదు. సన్నిధానం, పంపా, నిలక్కల్‌లో ఈరోజు రేపు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షాలు మాత్రమే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. డిసెంబరు 22న ఉదయం 6 గంటలకు తంగయాంగి ఊరేగింపు అరన్ముల నుండి బయలుదేరుతుంది. 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు సన్నిధానం చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు తంగయంగి చార్తితో దీపారాధన నిర్వహిస్తారు. 23, 24 తేదీల్లో పోలీసులు, దేవస్వం బోర్డు ఉద్యోగులచే కర్పూరాళి నిర్వహిస్తారు.


## ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి
## : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజి తరువాయి

ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయంగా ఉండాలని కోరారు. పట్టాలు పొందిన యువ వైద్యుల్లో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారనని, భారత మహిళలు, యువతులు అన్ని రంగాల్లో ఉన్నతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంపై దృష్టిని సారించాలని, ప్రాణాపాయాలు, యోగాసనాలు చేయాలన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి డాక్టర్ల సేవలు మరువలేనివని,ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్‌టెక్‌గా మారిపోయిందని అన్నారు. మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవ కాశముంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందని పేర్కొన్నారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్‌రావు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని రెండో గోదాముపై కూడా అనుమానాలు ఉన్నాయి..
## ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



రూల్ ఆఫ్ లా ఇంప్లిమెంట్ కావాల్సిందేనని తెలిపారు. అనవసరంగా ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని.. తప్పు చేసిన ఎవర్నీ ఈ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. ప్రతి గోడౌన్‌లో ఎంత స్టాక్ ఉందో లెక్కలు తీయడం మొదలుపెట్టామని తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. పేర్ని నానికి లుక్‌అవుట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో వైసీపీ నేతలు పరామర్శించడాన్ని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తప్పుబట్టారు. రూ.90 లక్షల విలువైన 187 టన్నుల బియ్యాన్ని పేర్ని నాని కుటుంబం తినేసిందని దుయ్యబట్టారు. అందుకే పేర్ని నాని కుటుంబమంతా పరారీలోనే ఉందని పేర్కొన్నారు. దొంగ అయిన పేర్ని నానికి పరామర్శలు విడ్డూరమని విమర్శించారు. పేదల బియ్యం నొక్కేసి పేర్ని నాని నీతి కబుర్లు చెబుతున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండిపడ్డారు. పేర్ని నాని వ్యవహారంతో వైసీపీ మొత్తం దొంగల పార్టీనే అని అర్థమవుతుందని విమర్శించారు.

# అప్పులపై భట్టి వర్సెస్ హరీశ్.. ఇద్దరి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు..




/ మరోవైపు.. లగచర్ల ఘటనపై అసెంబ్లీ అట్టుడికింది. ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలతో అసెంబ్లీ హోరెత్తింది. రాష్ట్రంలో పర్యాటక విధానాంపై మంత్రి జూపల్లి కృష్ణారావు లఘచర్లపై చర్చ ప్రారంభించగానే బీఆర్ఎస్ నేతలంతా ఒక్కసారిగా లేచి ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతుల నిర్బంధం, అరెస్టులపై చర్చించాలని నిలదీశారు. దీనికి స్పీకర్ అంగీకరించలేదు. దీంతో ఫ్లకార్డులను ప్రదర్శిస్తూనే నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకొచ్చి నిరసనకు దిగారు. ఇక.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. అప్పుల విషయంలో సభలో మాజీమంత్రి హరీశ్, డిప్యూటీ సీఎం భట్టి అన్నట్లుగా సాగింది. శాసనసభ సమావేశాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాదన జరిగింది. ముందుగా బీఆర్ఎస్ హరీశ్‌రావు మాట్లాడారు. ఆర్‌బీఐ వివరాల ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్లు అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఐదేళ్ల పాలన పూర్తిచేసే సరికి ఈ ప్రభుత్వం చేసిన అప్పు రూ.6.36 లక్షలకు చేరుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మా ప్రభుత్వం హయాంలో రూ.4,17,496 కోట్ల అప్పు చేస్తే.. రూ.7 లక్షల కోట్ల పైచిలుకు అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ పెట్టాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హామీల అమలు తమకు పెద్ద సమస్య కాదన్న భట్టి.. ఇప్పుడు అప్పుల పేరు చెప్పి వాటి అమలును తప్పించుకుంటున్నారని ఆరోపించారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీటుగా బదులిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే సభలో శ్వేతపత్రం విడుదల చేసినట్లు చెప్పారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి తాము అప్పులు చేయడం లేదని పేర్కొన్నారు. స్పీకర్ అనుమతి ఇస్తే ఈ అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ క్రమంలో హరీశ్‌రావుపై ఆగ్రహం ఫైర్ అయ్యారు. సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని, గత ప్రభుత్వం లోపాలను ప్రజలకు తెలియజెప్పేందుకు తాము సిద్ధం ఉన్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూంలు ఇచ్చారా అని నిలదీశారు. తాము తీసుకున్న అప్పుల విషయంలో దాచుకోకుండా చెప్పామని, కానీ.. మీరు మాత్రం దాచిపెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.52వేల కోట్ల అప్పు చేసిందని భట్టి వివరించారు. బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్లు రూ.1.27 లక్షల కోట్లు అబద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పుల్లోనే గడిచిన ఏడాది కాలంలో రూ.66 కోట్లు తీర్చామని చెప్పారు. రూ.40వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండగా.. అందులో నేటికి రూ.20వేల కోట్లు క్లియర్ చేసినట్లు తెలిపారు. హరీశ్‌రావుకు ఏనాడూ నిజం చెప్పే అలవాటు లేదని భట్టి మండిపడ్డారు. సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతుండగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను డిప్యూటీ స్పీకర్ అంటూ తడబడ్డారు. వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కలగచేసుకొని.. డిప్యూటీ సీఎం అంటూ హరీశ్‌రావుకు గుర్తుచేశారు. 'సారీ..' అంటూ హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో భట్టి విక్రమార్క సీఎం అవుతారేమో.. మంచిదే కదా. సీఎం కావాలని కోరుకుంటున్నాము' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో సభ్యులు కాసేపు నవ్వుకున్నారు.

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

మొదటి పేజి తరువాయి

స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.

రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

## ఆ నిర్మాణాలు కూల్చం.. హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఉన్న నిర్మాణాలను పట్టించుకోబోమని, వాటి జోలికి వెళ్లమని రంగనాథ్ స్పష్టం చేశారు. జూలై తర్వాత కడుతున్న అక్రమ కట్టడాలనే కూల్చివేస్తామన్నారు. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న వాటి వైపు కూడా వెళ్లబోమని అన్నారు. కానీ.. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటిని మాత్రం తప్పకుండా కూల్చివేస్తామని హెచ్చరించారు. అలాగే.. కొత్తగా తీసుకున్న అనుమతులను సైతం హైడ్రా తనిఖీలు చేస్తుందని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఎప్పుడూ పేదవారి పక్షమేనని చెప్పారు. చిన్న వారి జోలికి ఎప్పుడూ పోమని, ఇప్పటివరకు కూడా పోలేదని వెల్లడించారు. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు అప్పీల్ చేశారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలతో పాటు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైడ్రా ఏర్పాటు నుంచి అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లు పరుగెత్తాయి. చెరువులు, నాలాలు ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఎక్కడికక్కడ కూల్చివేసిన సంగతి తెలిసిందే. హైడ్రా ఏర్పాటు నుంచి వందలాది నిర్మాణాలను కూల్చివేసింది. అయితే.. ఇప్పటివరకు కూడా పేదల జోలికి పోలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టంచేశారు. రంగనాథ్ ప్రకటన కొంత మందికి ఊరటకలిగించనుంది. మరోవైపు.. హైడ్రాపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా అన్న కామెంట్స్ సైతం వినిపిస్తున్నాయి. మొన్నటివరకు అక్రమ కట్టడాలను వదిలేది లేదని సీఎం రేవంత్, హైడ్రా స్పష్టం చేసింది. కానీ.. ఇప్పుడు పాత కట్టడాల జోలికి వెల్లబోమని చెప్పుకొచ్చారు. దాంతో వెనకడుగు వేసినట్లే అర్థం చేసుకోవచ్చన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## మూసీలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు
## ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే%ొ% ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతోంది. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది%ొ% ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంది. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు కాంగ్రెస్ పుణ్యమే:ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

ఇతరులనూ చేయనివ్వదని ప్రధాని మోడీ ఆరోపించారు. తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్ట్ (ఇఆర్‌సిపి)లో జాప్యం కాంగ్రెస్ ఉద్దేశానికి ప్రత్యక్ష దాఖలా అని ఆయన విమర్శించారు. జైపూర్‌లోని దాడియాలో ఒక బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టును కాంగ్రెస్ సుదీర్ఘ కాలం ఆలస్యం చేసింది. కాంగ్రెస్ ఉద్దేశాలకు ఇది కూడా ప్రత్యక్ష నిదర్శనం. వారు రైతుల పేరిట పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటారు. కానీ, వారు రైతుల కోసం ఏమీ చేయరు, ఇతరులనూ చేయనివ్వరు' అని విమర్శించారు. రాజస్థాన్ ప్రభుత్వం ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఏక్ వర్ష్ పరిణామ్ ఉత్కర్ష్' కార్యక్రమంలో మాట్లాడిన మోడీ రూ. 46400 కోట్లు విలువ చేసే ఇంధన శక్తి, రోడ్, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పార్వతి, కాళీసింధ్, చంబల్ ప్రాజెక్ట్ రాజస్థాన్‌లో 21 జిల్లాలకు సాగు నీరు, తాగు నీరు సౌకర్యం కల్పించడమే కాకుండా రాజస్థాన్, మధ్య ప్రదేశ్ రెండింటి అభివృద్ధిని వేగిరపరుస్తుందని ప్రధాని తెలియజేశారు. చర్చలను ప్రోత్సహించడం బిజెపి విధానం కాగా, కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉందని ఆయన చెప్పారు. 'బిజెపి విధానం చర్చలే, సంఘర్షణ కాదు. మేము సహకారాన్ని విశ్వసిస్తాం, ప్రతికూలతను కాదు. మాకు పరిష్కారాలపై నమ్మకం ఉంది, అవరోధాలపై కాదు. అందువల్ల మా ప్రభుత్వం తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టును ఆమోదించి, విస్తరించింది కూడా. మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పడిన వెంటనే పార్వతి కాళీసింధ్ చంబల్ ప్రాజెక్టుపై ఒప్పందం కుదుర్చుకోవడమైంది' అని మోడీ తెలిపారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నర్మద నీటిని సరఫరా చేసేందుకు భారీ ప్రచారోద్యమాన్ని ప్రారంభించానని ప్రధాని మోడీ తెలియజేశారు. దానిని నిలువరించేందుకు కాంగ్రెస్, కొన్ని ఎన్‌జిఒలు రకరకాల ఎత్తుగడలు వేశాయని ఆయన ఆరోపించారు. 'కాంగ్రెస్ నీటి సమస్యలు తగ్గించాలని ఎన్నడూ కోరుకోదు.. మన నదుల జలాలు సరిహద్దుల పొడుగునా ప్రవహిస్తుంటాయి, కానీ మన రైతులు వాటి ప్రయోజనాల పొందలేదు. ఒక పరిష్కారం కనుగొనడానికి బదులు కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉంది' అని ఆయన చెప్పారు. ఎన్నికలు జరిగిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి భారీగా ప్రజల మద్దతు పొందుతున్నదని కూడా ప్రధాని మోడీ తెలిపారు. 'బిజెపి ఒక రాష్ట్రం తరువాత మరొక రాష్ట్రంలో భారీగా ప్రజల మద్దతు పొందుతున్నది. లోక్‌సభలో వరుసగా మూడవ విడత దేశానికి సేవ చేసే అవకాశాన్ని బిజెపి దేశం ఇచ్చింది. గడచిన 60 ఏళ్లలో దేశంలో ఇది సంభవించలేదు' అని మోడీ చెప్పారు. 'ప్రస్తుతం బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు సుపరిపాలనకు చిహ్నంగా మారుతున్నాయి. బిజెపి ఏ తీర్మానం చేసినా దానిని నెరవేర్చేందుకు నిజాయతీగా కృషి చేస్తుంటుంది. ఇప్పుడు దేశ ప్రజలు బిజెపి సుపరిపాలనకు గ్యారంటీ అని అంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం కృషిని కూడా మోడీ కొనియాడారు.

# టార్గెట్ 2026.. పోలవరం ప్రాజెక్టు గడువు

మొదటి పేజి తరువాయి

పోలవరం ప్రాజెక్టు ట్రెండ్ మార్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు డెడ్‌లైన్లు పెరుగుతూ పోయాయి. కానీ చంద్రబాబు ప్రాజెక్ట్ డెడ్‌లైన్ కుదించారు. అక్టోబర్ 2026 కల్లా ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల్లో వేగం పెంచారు. టార్గెట్ 2026.. పోలవరం ప్రాజెక్టు గడువు కుదింపు.. బుల్లెట్ స్పీడ్‌తో ప్రాజెక్ట్ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అన్నారు చంద్రబాబు. ఈ ప్రాజెక్ట్ తో 7లక్షల 20వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. కొత్తగా 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి రానుంది. అక్టోబర్ 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను స్వయంగా పరిశీలించారు సీఎం చంద్రబాబు. పోలవరం గ్యాప్-1 పనులను పర్యవేక్షించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన చంద్రబాబు.. పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం పనులు ఎంత ఆలస్యమైతే ఏపీ ప్రజలకు అంత నష్టమని, అందుకే వేగంగా ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తిచేసి నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణానదికి అనుసంధానం చేశామన్నారు చంద్రబాబు. గొల్లపల్లి రిజర్వాయర్ వస్తే చాలా వరకు ఇబ్బంది ఉండదన్నారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందన్నారు. అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తీసుకెళ్లొచ్చన్నారు. ప్రాజెక్టుకు 50లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం ఉందన్నారు. 93 మీటర్ల డయాఫ్రం వాల్ అత్యంత ఎత్తయిన స్పిల్ వే గేట్లు ఏర్పాటు చేస్తున్నాని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని, ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయమని చెప్పానన్నారు. ఒక్కరోజులో స్పిల్ చానల్ లో 32వేల 215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డును బ్రేక్ చేశామని చంద్రబాబు తెలిపారు. ఎగువ దిగువ కాఫర్ డ్యాములు రెండూ పూర్తి చేసి, డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తిచేయగలిగామని పేర్కొన్నారు. 2కిలోమీటర్ల పొడువుతో దాదాపు 100 మీటర్ల డయాఫ్రం వాల్‌కు శ్రీకారం చుట్టారు. ప్రతి పనిని పీపీఏ , సెంటర్ వాటర్ కమిషన్ అనుమతిస్తూ వచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. 72 శాతం పనులు గతంలో తాము అధికారంలో ఉండగానే పూర్తిచేశామని తెలిపారు. 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశానని, 82 సార్లు వర్చువల్ సమీక్షలు చేశానని, సోమవారాన్ని పోలవరంగా చేసుకుని సమీక్షలు నిర్వహించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే పోలవరం పనులు ఆగిపోయాయన్నారు చంద్రబాబు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజక్టును సర్వనాశనం చేశారని చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఆగస్టు, అక్టోబర్ లో వరదలకు డయాఫ్రంవాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాని తర్వాత పోలవరం నిర్వీర్యమైందని చంద్రబాబు అన్నారు. జగన్ అసమర్థత, అవగాహనరాహిత్యం, అవినీతి కలిపి ప్రాజెక్టును నాశనం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు మళ్లీ పట్టాలెక్కాయన్నారు చంద్రబాబు. అక్టోబర్ 2026 కల్లా ప్రాజెక్టును పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల కలను సాకారం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆంధ్రుల జీవనాడి.. పోలవరం ప్రాజెక్ట్.. నిర్మాణ దశను దాటలేక దశాబ్దాల తరబడి అపసోపాలు పడుతూనే ఉంది. ప్రభుత్వాలు మారినా కొత్తకొత్త సమస్యలతో నిర్మాణంలో అంతులేని జాప్యం తప్పడం లేదు. కొత్త సమస్యల్లో అతికొత్త సమస్య ఏంటంటే.. ప్రాజెక్టు



దగ్గర గోదావరి లోపల నిర్మించిన డయాఫ్రం వాల్ భారీ వరదలకు దెబ్బతినడం..! 2018లో ఉభయగోదావరి జిల్లాల పరిధిలో గోదావరి నదీ గర్భంలో 93.5 మీటర్ల లోతులో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ ఇది. రెండు సీజన్లలో 412 రోజుల కాల వ్యవధిలో పూర్తయినప్పటికీ 2020 తర్వాత వచ్చిన వరదల కారణంగా దెబ్బతినింది. దీంతో దీని మీద నిర్మించాల్సిన మెయిన్ డ్యామ్ పనులు ఆగిపోయాయి. ఇటీవలే మళ్లీ సీఎంగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు కొత్త డయాఫ్రమ్ వాల్‌పై దృష్టి పెట్టారు. విదేశీ నిపుణుల సలహాలు-సూచనలతో ముందుకెళ్లాలని నిర్ణయించారు. కేంద్ర జలసంఘం సీఈ విజయ్ శరన్ అధ్యక్షతన ముగ్గురు విదేశీ నిపుణులతో పరిశీలన బృందం ఏర్పాటైంది. రాష్ట్రానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందం.. పోలవరంపై మేథోమథనం చేసింది. రెండురోజుల పాటు ఎగువ-దిగువ కాఫర్ డ్యామ్ నిర్మాణాలను పరిశీలించింది. దీనికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ చూసి, పోలవరం ఆథారిటీ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపింది.గ్యాప్-2లో డయాఫ్రం వాల్ ప్లాట్‌ఫాం, వాల్ నిర్మాణానికి అవసరమైన ఓడోమీటర్లు, కొత్త వాల్ నిర్మాణం కోసం ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ కుడివైపు జరుగుతున్న మట్టి పనులు, దిగువ కాఫర్ డ్యాం వద్ద డీవాటరింగ్ పనులు.. అన్నిటినీ నిశితంగా పరిశీలించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో కేంద్ర జలసంఘం ఛైర్మన్ కూడా ఈ సంప్రదింపుల్లో పాల్గొన్నారు. అటు.. ఆఫ్రి సంస్థ సిద్ధం చేసిన కొత్త డయాఫ్రమ్ వాల్, ప్రధాన డ్యామ్ డిజైన్లపై చర్చించింది. పాత డయాఫ్రం వాల్‌కు ఎగువన 6 మీటర్ల దూరంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని, ఇసుక సాంద్రత పెంచి మరింత గట్టిదనం తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చారు. నిపుణుల భేటీ తర్వాత సీఎం చంద్రబాబు క్షేత్ర స్థాయిలో పోలవరం పర్యటిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నారు. ఇక పోలవరం పూర్తైతే ఏపీ రూపురేఖలే మారిపోతాయి. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందా%ొ% అని రాష్ట్ర విభజన జరిగిన రోజు నుంచి అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కొండపర్వ శిఖలో మరో ఆణిముత్యం -కోపూరి మల్లిబాబు



విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామానికి చెందిన కోపూరి నరసింహారావు,ధనలక్ష్మి దంపతుల కుమారుడు కోపూరిమల్లిబాబు అమెరికా దేశంలోని వర్జీనియా యూనివర్సిటీలో ఎంఎస్ ఎమ్మెస్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావడం గ్రామం యావత్తు గర్వించ దగిన అంశం ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు చిన్నప్పటి నుంచి చాలా చురుకుగా ఉండే వాడని కష్టపడే తత్వం ఉందని అటువంటి వాడిని ప్రోత్సహించాలని కూలి పని చేసుకునే ఒక సామాన్య పేద కుటుంబానికి చెందిన మేము మా కుమారుడని కష్టపడి చదివించుకున్నామని ప్రభుత్వము నుండి ఎటువంటి ప్రోత్సాహం లేకపోయినా అమెరికా పంపించి ఎన్నో కష్టాలు పడి కూలి నాలి చేసుకుంటూ ఎమ్మెస్ చేపిస్తున్నామని మేము చేసే కష్టాన్ని దగ్గరగా చూసి గ్రహించి తను మా నమ్మకాన్ని నిలబెట్టి ఈ రోజు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావటం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా మల్లి బాబు యొక్క బాబాయి అయిన సామాన్య ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయుడు కోపూరీ మారీశ్వరరావు మాట్లాడుతూ మల్లి బాబు చిన్నప్పుడు నుంచి కూడా బాగా చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఈరోజు ఒక ఉన్నత స్థానానికి చేరుకోవటం మా కుటుంబానికి చాలా సంతోషంగా ఇచ్చిందని తెలియచేసారు.సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ మాట్లాడుతూ మల్లి బాబుకి మనస్ఫూర్తిగా అభినందలు తెలియజేస్తూ భవిష్యత్తులో మల్లిబాబు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నలుగురికి ఆదర్శవంతంగా ఉండాలని కోరుకున్నారు ఈ విషయం తెలిసి పలువురు మల్లిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు




## 2024 మార్షల్ ఆర్ట్స్ లో సత్తా చాటిన శంషాబాద్ విద్యార్థులు

### బి ఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ పదవ నేషనల్ లెవెల్ ఛాంపియన్షిప్ కైవసం
### కరాటే మాస్టర్ భగవాన్ దాస్ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు
### విద్యార్థులను అభినందించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### సత్తా చాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్




శంషాబాద్ (ప్రతినిధి(నేటి శుభోదయ): విద్య మనిషిని వివేకవంతుని చేస్తే మార్షల్ ఆర్ట్స్ లాంటి యుద్ధ విద్యలు పిల్లలను శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని ఇస్తాయి. శంషాబాద్ పట్టణానికి చెందిన బి ఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు 2024 తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొంది చాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. కరాటే మాస్టర్ భగవాన్ దాస్ నాయక్ ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. కరాటే పోటీలో చంపియన్ షిప్ కైవసం చేసుకున్న విద్యార్థులను శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా అభినందించారు. మరియు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పిల్లల్లో ఆత్మన్యూన్యత ప్రభావంతో భయపడుతూ ఉంటారు. ఇలాంటి పిల్లలకు మార్షల్ ఆర్ట్స్, కరాటే లాంటి యుద్ధ విద్యల్లో శిక్షణ ఇచ్చినట్లయితే బయటి ప్రపంచంలో తమను తాము కాపాడుకోవడానికి ఈ యుద్ధ విద్యలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా పురుషులే కాకుండా ఆడపిల్లలకు కూడా ఇలాంటి శిక్షణను ఇచ్చినట్లయితే. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల్లో మెడల్ సాధించిన విద్యార్థులు పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్నారు మెడల్స్ సాధించిన విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు బొమ్మ అవినాష్ గౌడ్, వర్షిత, కార్తికేయ, అభిలాష్, డైసీ, బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థులు పరిణిత, హిత్వి, అక్షిత, యశస్విని, శ్రీకర్ యాదవ్, సర్వేశ్ సాయి,రిశాంత్, చక్రధర్, అక్బర్, ఆరాధ్య, కీర్తన, దీక్షిత యాదవ్, మాన్విత రెడ్డి, విహాన్ క్రిష్, ప్రతీక్, భావేష్, రిషికేష్, అలకనంద, అభి నాథ్, దేవాన్ష్, నాగసాయి విధున్, హరిదీపు, సాయి తేజ, చరణ్, ప్రణవ్, సాత్విక్ విద్యార్థులు సత్తా చాటి ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు.




## శ్రీశ్రీ మహంత్ రాహుల్ దాస్ మహారాజ్ సంఘం పిఠాధిపతి రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర...



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గంశ్రీ రామచంద్ర ఆలయంలో శ్రీశ్రీ మహంత్ రాహుల్ దాస్ మహారాజ్ సంఘం పిఠాధిపతి రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగర్ టు అయోధ్య వరకు 14 రోజుల పాదయాత్ర విశిష్టత లోక కళ్యాణనార్థం చేపట్టబోతున్న పాదయాత్ర ప్రారంభ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత మంచి కార్యాన్ని నేను కూడా భాగస్వాములు అవుతున్నందుకు నా యొక్క అదృష్టంగా భావిస్తున్నానని ఇక్కడి నుంచి పల్లకిలో తీసుకెళ్లి శ్రీరామ స్వర్ణ పాదుకలను అయోధ్యలో సమర్పించడం ఈ యొక్క కార్యక్రమం మనం పూర్వ జన్మలో చేసుకున్న మన పుణ్యం 14 రోజుల పాదకుల పల్లకి పాదయాత్రను తొలిసారిగా చేపడుతున్న శుభ సందర్భంగా అందరం కలిసి ఈ దైవకార్యాన్ని జయప్రదం చేసుకోవాలని ఆ దేవుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు.ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ఆశీర్వదించాలని ఇంత మంచి కార్యాన్ని తోడ్పడుతున్న రామరాజ్యం ఫౌండేషన్ మరియు రామరాజ్యం సెంట్రల్ ట్రస్ట్ ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరామ దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## దళిత రైతులకు బేడీలు వేయడం కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనం



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): లగచర్ల పేద గిరిజన దళితుల రైతులకు కాంగ్రెస్ పార్టీ బేడీలు వేయడం అమానుషమని టీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నాయకులు కొంపల్లి జగదీష్ ఆవేదన వ్యక్తం చేసారు. గిరిజనులకు, దళితులకు పైగా రైతులైన వారికీ ప్రభుత్వం బెడి లి వేయడం ఏమిటని అయన ప్రశ్నించారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన, దళిత రైతులకు వెంటనే క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ కరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. జగదీషతో పాటు పార్టీనాయకులు ఉన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ కి చెందిన బిజెపినాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): పార్టీకి చెందిన పలువురు నేతలు స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న సబీత ఇంద్రారెడ్డి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ కార్తీక్ రెడ్డి పోరాటం పట్టి మాకు ఆకర్షితులై మైలార్ దేవ్ పల్లి డివిజన్ కి చెందిన బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు సబిత ఇంద్రారెడ్డి మరియు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో కలవడం జరిగింది సబితా ఇంద్రారెడ్డి వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మా కంటికి రెప్పలా మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ భగవాన్ దాస్, రత్నం, ఉప్పల్ శ్రీను, కార్తీక్ ముదిరాజ్, ఆనంద్, లక్ష్మణ్, సంతోష్,విజయ్, నజీబ్ ఫెరోజ్, రాజు లోకేష్ రిషి వేదాంత వినోద్ వీరితోపటు సవిత ఇంద్రారెడ్డికి ఆకర్షితులై మహిళలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

## జమిలి వెనుక నియంత పాలన కుట్ర

### కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది
### ఏడాది పొడవునా శత వసంతాల సంబురాలు..
### సిపిఐ సమావేశంలో బాగం హేమంతరావు




కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం(**నేటి శుభోదయ**): జమిలి ఎన్నికల వెనుక బిజెపి కుట్ర దాగి ఉందని నియంతృత్వం వైపు మోడీ ఆలోచనలు సాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్లు జమిలి ఎన్నికలలో మతోన్మాదం ద్వారా లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఇది దేశ ఫెడరల్ స్ఫూర్తికి -విరుద్ధమన్నారు. చింతకాని, కొణిజర్ల మండలాలు, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల సిపిఐ సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉందని తాము ఈ దేశాన్ని శాశ్వతంగా పాలించాలన్నదే బిజెపి, ఆర్ఎస్ఎస్ల లక్ష్యమని -ఆరోపించారు. భారతదేశం సువిశాల ప్రజాస్వామిక దేశమని విభిన్న మతాల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని ప్రాంతానికో భావన ఉండే ఈ దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫుటింపచేయలేవన్నారు. ఇప్పటికే -మత చిచ్చుకు తెరలేపిన బిజెపికి దేశ రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని హేమంతరావు తెలిపారు. దేశంలో పాలన కార్పొరేట్లు, సంపన్న వర్గాల కోసమే సాగుతుందన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు పేదలు, కార్మికులకు అనుకూలమైన చట్టాలు వచ్చాయని ప్రస్తుతం పేదల కోసం ఉన్న పథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిర్బంధాలు,



సంపన్న అనుకూల శాసనాలు, వ్యవసాయ రంగం సంక్షోభం, కార్పొరేటీకరణ కారణంగా ప్రజలు కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్న భావనలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టులు బలపడటం చారిత్రిక అవసరమన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగుపెడుతుందని, శత సంవత్సర సంబురాలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, వేలాది మందితో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. -వంద సంవత్సరాల పోరాట చరిత్ర, సాధించిన విజయాలు, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించనున్నామన్నారు. నాటి పోరాట ఘట్టాలను తెలియజేసేందుకు సాహిత్య, సంస్కృతిక రంగాలను వినియోగించుకోనున్నామని హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 30న -నల్లగొండలో శత సంవత్సర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ఖమ్మంజిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, -రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, -ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి -వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

### పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి.
### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్.




కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం,(**నేటి శుభోదయ**): జాతీయ పెన్షనర్ల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు . ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడీ అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు .




రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్ధన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచంద్రావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సభికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు .

## అంబేద్కర్ విగ్రహానికి మణికొండలో నివాళులర్పించిన టిఆర్ఎస్ నేతలు



గండిపేట ప్రతినిధి(నేటి శుభోదయ): భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా, లగచర్ల రైతన్నల చేతులకు బేడీలు వేసి అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి నందుకు నిరసనగా నెక్నంపూర్ వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహము నకు రైతన్న లపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడానికీ నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరైన మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణరావు, గుట్టమిది నరేందర్, గోరుకంటి విటల్, మల్లేష్, సుమన్, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోల్ బాబు, యాలాల కిరణ్, దిలీప్, భానుచందర్, ఆరిఫ్ ఖాన్, బొడ్డు శ్రీధర్, సుమ, కృపాకర్, శ్రీనివాస్ చారి, బాలాజీ, సంతోష్, మహమ్మద్ రఫీక్, మోనిష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం గావించినారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



పాలూరి వి.ఎ.వరప్రసాద్ శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** డిసెంబర్ 17.2024.: శేరిలింగంపల్లి



నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ భాగ్ అమీర్ లో నివాసం ఉంటున్న %జు% మధు గౌడ్,%ూ/శీ% సర్వయ్య గౌడ్(40)కు ఆక్సిడెంట్ వలన కాలు ఫ్రాక్చర్ కావడం తో %=ఇజ% క్రాస్ రోడ్ లోని శ్రీకర్ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది. వారు కోలుకున్న తరువాత కూకట్పల్లి లోని జివిఆర్ అన్న కార్యాలయం లో సంప్రదించగా వారికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది.. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 52,500 రూపాయలు మంజూరు అయినవి.. ఆ చెక్కును జివిఆర్ అన్న కి కార్యాలయం లో మధు గౌడ్ గారి భార్య సంగీత శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్) అన్న కి అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా సంగీత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి , జగదీశ్వర్ గౌడ్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్) అన్న కి కృతజ్ఞతలు తెలియజేశారు....

## బిసి గురుకుల విద్యార్థిని పై ఎలుకల దాడి



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** ఎలుకల దాడికి గురై ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీ గురుకుల విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని తల్లి , ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎలుక కొరుకుడు , హాస్టల్లో సౌకర్యాల లేమి,




విద్యార్థిని కి పదేపదే ఇంజెక్షన్లు వేయడం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ను కోరారు ఊ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న దారుణాలను తప్పుపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాలతో తాము హాస్టల్ బాట పడితే... దిగివచ్చిన ప్రభుత్వం ఆర్భాటంగా కొత్త మెనూ లాంచ్ చేసినట్లు హడావిడి చేసిందని విమర్శించారు. మంత్రులు ముఖ్యమంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు చెబుతున్నారని... ఎవరికోసం భోజనం చేశారు...? ఆర్భాటం తప్ప మౌలిక వసతుల్లో ఏం మార్పు వచ్చిందని సండ్ర ప్రశ్నించారు. రఘునాథపాలెం (దానవాయిగుడెం) బీసీ గురుకులంలో ఒకే విద్యార్థిని 15 సార్లు ఎలుక కొరికిందని ,11 సార్లు పైగా ఒకే విద్యార్థిని ఎలుక కరుస్తుందంటే అధికారులు, టీచర్ల నిర్లక్ష్యం ఎంతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. సరైన అవగాహన లేకుండా 15 సార్లు వాక్సినేషన్ వేశారని విద్యార్థులు చెబుతుందని డాక్టర్ సలహా లేకుండా సరైన వైద్యం అందించకుండా వ్యాక్సినేషన్ ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహారం బాగోలేక పాముకాట్లతో దాదాపు 40 మంది విద్యార్థులు చనిపోయారని ఆయన గుర్తు చేశారు. నిరుపేద విద్యార్థులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఆర్భాటాలకు ఖర్చు చేస్తుంది తప్ప సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు, బిల్డింగు, ఇతర మౌలిక సౌకర్యాలను కల్పించడంలో దృష్టి పెట్టడం లేదని సండ్ర వెంకట విమర్శించారు . ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న గురుకుల హాస్టల్ లోనే పరిస్థితి ఇలా ఉందంటే మిగతా చోట్ల ,రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చని సండ్రా మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి విద్యార్థులు ఎలుకలు, పురుగులు, కుక్కలు ,కోతుల బారిన పడకుండా సంరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సండ్ర వెంకట వీరయ్య వెంట బీఆర్ఎస్ ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నేతలు బొమ్మెర రామ్మూర్తి, వుబ్బలపల్లి నిరోషా తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

### మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మదూకర్



ముత్తారం మండల ప్రతినిధి: **(నేటి శుభోదయ):** డిసెంబర్-17: మంథని పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేశారు. లగచర్ల రైతులను రేవంత్ సర్కార్ నుంచి కాపాడాలని రేవంత్ సర్కార్కు కనువిప్పు కలిగేలా చూడాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్కే దక్కుతుందని అన్నారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లవేళలా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపుమేరకు ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై నిరసన

రైతన్నలపై కక్ష సాధింపులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మారాలంటూ..

అన్యాయమవుతున్న గిరిజన రైతులకు న్యాయం జరగాలంటూ... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత...

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి సంకెళ్లు వేయటం సిగ్గుచేటు అంటూ నినాదాలు...



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మరియు ముఖ్య నాయకులు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు , మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండిస్తూ : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై కక్ష వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృత, మక్బుల్, పల్లా రోస్ లీనా ,దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, బుర్రి వెంకట్,మాటేటి నాగేశ్వరావు ,కన్నం ప్రసన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరు నాయక్, గుత్తా రవి బిచ్చల,తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణ రావు,మహిళా నాయకురాలు కొల్లు పద్మ, పల్లా రాజశేఖర్ ,పగడాల నరేందర్ ,ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సురేష్ ,మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్ ,మైనారిటీ నగర అధ్యక్షుడు శంషుద్దీన్, షకీన,పార్టీ నాయకులు చేతి క్రిష్ణ, దానయ్య , అబ్బాస్, బులుసు మురళీకృష్ణ, బోజెడ్ల రాంమోహన్ ,నిరోష,పార ఉదయ్ ,కిషన్ నాయక్ ,వీరేందర్, సద్దాం షేక్, బురాన్ ,ఉస్మాన్, నెమలి కిషోర్, ఆరెంపుల వీరభద్రం , మలుసూర్ ,నారమళ్ళ వెంకన్న ,పాషా, ఫ్రాన్సిస్, వెంకట్,సూత్రాల శ్రీను ,దరిపెల్లి శ్రీను ,,ఉదయ్,లింగరాజు ,కిట్టు ,కోటి ,తిరుమల్ ,వెంకట్ ,సైదా హుస్సేన్ ,కుమ్మరి వెంకటేశ్వర్లు , ఇమాస ,నగేష్ ,శైలేజా,మాదవి ,ఆస్మా ,నాగరాజు ,అనీల్,షెరీఫ్,వీరేశం గౌడ్ ,ఫక్రుద్దీన్, నాగరాజు ,ఖాదర్,చింతపల్లి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

భూసేకరణ చట్టం అమలు చేయకుండా అరాచకాలు చేస్తుండ్లు

రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్దే

జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయాలే

మంథని మాజీ ఎమ్మెల్యే...

పెద్దపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,చేరాలరవీందర్, డిసెంబర్- 17 ( నేటి శుభోదయ): దేశానికి అన్నం పెట్టే రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్కే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జెడ్పీ



చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులను రేవంత్ సర్కార్ నుంచి కాపాడాలని, రేవంత్ సర్కార్కు కనువిప్పు కల్గిగేలా చూడాలని కోరుతూ మంథని పట్టణం ప్రధాన కూడలిలోని బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పగా రచించిన బారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతును రాజుగా చూసే ఈ దేశంలో రాష్ట్రంలో 35రోజులుగా బెయిల్ రాకుండా ఏదో సాకు పెడుతూ రైతులను జైల్లోపెట్టించారని, రైతుల చేతులకు బేడీలు వేసి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని సెక్షన్ 3ని అనుసరించి తెలంగాణ తెచ్చుకున్నామని, పదేళ్ల కాలంలో కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లారని, కానీ ఈనాడు అన్నం పెట్టే రైతులు 35రోజులుగా జైల్లో మగ్గుతున్నారని అన్నారు. వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న తమకు భూములే దిక్కు అని, భూములు లేకుండా బతుకలేమని లగచర్ల రైతులు తమ గోడు వెల్లబోసుకుంటున్నా వాళ్ల మాటలు వినకుండా భూసేకరణ చట్టం అమలుచేయకుండా రాత్రి సమయంలో తండాలపై సీఎం అన్న తిరుపతిరెడ్డి, ఆయన మాఫియా మిడుతల దండుల్లా పడి భూములు గుంజకున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి భూములు అవసరమైతే భూసేకరణ చట్టం ద్వారా సేకరణ చేయాలే కానీ ఇలా దౌర్జన్యాలు చేయడం ఎక్కడా చూడలేదన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను వంచించి మోసం చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఏ వర్గం ప్రశాంతంగా లేదని, ప్రశ్నిస్తే దాడులు, కేసుల బనాయిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు పోలీస్ వ్యవస్థ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉండేదని, కానీ ఈనాడు పోలీస్‌శాఖ సైతం అపహాస్యం పాలవుతోందన్నారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ముఖ్యమంత్రి నిర్ణయాలతో దేశ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా లగచర్లలో కలెక్టర్‌ను నెట్టివేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కు కనువిప్పు కల్గి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుమారు,బి ఆర్ ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ ప్రజా ప్రతినిధులు, మంథని సత్యం,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులు భూములు ఇవ్వకపోవడమే వారు చేసిన పాపమా

ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**(నేటి శుభోదయ):** డిసెంబర్-17: కడ్తాల్:కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌ,,కె.టి.ఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడం



జరిగింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా కాదు కదా రైతులకే భరోసా లేదని మండిపడ్డారు.లగచర్ల రైతులపై రేవంత్ సర్కార్ క్రూరంగా,కర్కషంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు.లగచర్లలో జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతులు పరిశీలిస్తున్నారని సమయం వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి రైతన్నలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఇప్పటికైనా రైతులపై కక్ష కట్టిన రేవంత్ సర్కార్ వెంటనే వారిని విడుదల చేసి వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ వీరయ్య,మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్,ప్రియా రమేష్,మంజుల చంద్రమౌళి,మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్,మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి,హరి చంద్ కాసన్నా, నాయకులు పాండు గోపాల్, రవి,రాజు,బాబా, రమేష్, మల్లేష్, పవన్, అంజి,శ్రీకాంత్ శ్రీను,మోబిన్, హంజెద్,వెంకటేష్ ,వినోద్, రవికుమార్, సుమన్, హెచ్. ఆర్. మహేష్, శ్రీకాంత్,కృష్ణ,గోపాల్, సుమన్,రాజశేఖర్,రాములు,సురేష్,ధర్మ,కోటేయ్య,జంగయ్య,సురేష్,వెంకటేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం



ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.. ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి.. సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ

తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కుల పంపిణీ

చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మద్దినేని బేబి స్వర్ణ కుమారి





కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్ధిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్ధిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



ముత్తారం /పెద్దపల్లి:(నేటి శుభోదయ): డిసెంబర్-17:పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలో ఎంఎంఎస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ వద్ద ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన వారిని ప్రముఖ ఎండి జనరల్, క్రిటికల్ కేర్ ఫిజీషియన్ డాక్టర్ ఎండి మెయిన్ పాషా పరీక్షించారు. ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించారు. పక్షవాతం, థైరాయిడ్, ఆర్థోపెడిక్, చర్మం, గుండె, లివర్, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోయిన్ పాషా తో పాటు హాస్పిటల్ సిబ్బంది ప్రీతి, సానియా నాజోఫర్, సుమన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టే రైతుల చేతులకు సంకెళ్లా?..

డా., బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



(నేటి శుభోదయ): డిసెంబర్:17: ఆమనగల్లు:కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో మున్సిపాలిటీ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, అనేక ఆంక్షలు విధించి గుండె నొప్పితో బాధపడుతున్న సరే బేడీలు వేసి మరీ అరెస్టులు చేసి జైళ్లలో వేసి ఆపై శారీరకంగా వారిపై దాడి చేసి,థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆగడాలను ఇకనైనా ఆపాలని,అలాగే రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తేసి వెంటనే వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున మరియు రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డా,,బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,వస్పుల సాయిలు,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,సైదులు,ఎనమల్ల రమేష్,గణేష్, శంకర్, పరమేష్, పంతునాయక్,శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములు సిమెంట్ కంపనీ పాలు, కంపెనీలో మంత్రి తమ్మునికి వాటాలు

ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం

2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు

ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయింపు

బాధిత రైతులకు తిరిగి రిజిష్ట్రేషన్ చేసే వరకు పోరాడుతం

పలిమెల మరో లగచర్లగా మారుతుందని హెచ్చరిక

బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ పుట్ట మధూకర్

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ -17( నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం : మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించి ఆక్కడనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్‌బాబు అనుచరులైన వనం రాంచందర్‌రావు, చొప్పరి సదానందం, రొడ్డ బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్‌గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్‌రెడ్డి, చల్ల జక్కిరెడ్డితో పాటు మరికొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిష్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి





సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిష్ట్రేషన్ చేసిన భూముల రిజిష్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిష్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్‌బాబే విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిష్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు మేల్కొని శ్రీధర్‌బాబు నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతుల పొలాల్లోకి ఎవరినీ అడగు పెట్టనిచ్చేది లేదని, భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి శ్రీధర్‌బాబే తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంనీటి సంఘం అధ్యక్షులుగా యడ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం




(నేటి శుభోదయ): ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజవర్గం గంపలగూడెం మండలం సుబ్బాల గ్రామంనీటి సంఘం అధ్యక్షులుగా యడ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ అధ్యక్షులు యడ్లపల్లి మంగారావు,సర్పంచి ఉన్నాం కృష్ణ ఒకటో వార్డు ఏదెలా కృష్ణమూర్తి రెండవ వార్డ్ రోహిత్ మూడో వార్డు నన్ను నాగమణి నాల్గవ వార్డు నాగేశ్వరావు దారిల్లి వెంకటేశ్వరరావు టిడిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తిరువూరు పట్టణ ప్రభుత్వ పాఠశాల లో సైకిల్ షెడ్ నిర్మాణం నిమిత్తం స్థానిక వైసీపీ నాయకులు మోదుగు ప్రసాద్ 5000 రూ ' మరియు కాలసాని నాగేశ్వరావు 5000 రూ ' విరాళం గా ప్రధానోపాధ్యాయులు లక్ష్మి కి అందజేశారు



ఎన్టీఆర్ జిల్లా(నేటి శుభోదయ): తిరువూరు పట్టణ ప్రభుత్వ పాఠశాల లో సైకిల్ షెడ్ నిర్మాణం నిమిత్తం స్థానిక వైసీపీ నాయకులు మోదుగు ప్రసాద్ 5000 రూ ' మరియు కాలసాని నాగేశ్వరావు 5000 రూ ' విరాళం గా ప్రధానోపాధ్యాయులు లక్ష్మి కి అందజేశారు . ఈ కార్యక్రమం లో తిరువూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్ , మూడు దుర్గా రావు , తిరువూరు పట్టణ ఉపాధ్యక్షులు రాజ్ మహమ్మద్ ( జీ ) ఎన్టీఆర్ జిల్లా బీసీ నాయకులు కాలసాని నాగేశ్వరరావు , పరసా నెహ్రు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బీవీఆర్ , యువ నాయకులు బాను , మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్లు సర్వే -ఎంపీడీఓ శ్రీకాంత్



(నేటి శుభోదయ): (తలకొండపల్లి) : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలములో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే ప్రారంభం కావడం జరిగింది. మండలములో మొత్తం 12511 దరఖాస్తులకు గాను ఇప్పటి వరకు 502 ఇండ్లు సర్వే పూర్తి కావడం జరిగింది. ఈ సర్వే తేది: 16.12.2024 నుండి 31.12.2024 వరకు కొనసాగుతుంది. కాబట్టి మండల ప్రజలు ఈ సర్వే పూర్తి అయ్యే వరకు మీ గ్రామ పంచాయతికి కేటాయించబడిన సర్వేయర్లకు అందుబాటులో ఉండి సహకరించగలరు మరియు తలకొండపల్లి మండల ఇందిరమ్మ కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ దరఖాస్తుదారులకు సర్వే సకాలంలో పూర్తి అయ్యే విధంగా సమాచారం ఇచ్చి సహకరించాలని తెలిపారు.

## రహదారి నిర్మాణ పనులు అడ్డుకున్న రైతులు

మాకు రావలసిన డబ్బులు ఇచ్చిన తర్వాతనే పనులు మొదలు పెట్టండి



ముత్తారం మండల ప్రతినిధి(నేటి శుభోదయ): డిసెంబర్-17: ముత్తారం మండలానికి చెందిన మైదంబండ, ఓడేడు గ్రామాల్లో రైతులు జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. మహారాష్ట్ర, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న నాగపూర్ - విజయవాడ ఎన్ హెచ్ 163 జి అలైన్మెంట్ ప్రకారం పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం రెవెన్యూ, ఎన్ హెచ్ అధికారులు మరియు మెగా ఇంజనీరింగ్ కంపెనీ వాళ్లు ట్రెంచ్ కొట్టడానికి ముత్తారం మండలం మైదంబండ, ఓడేడు గ్రామాలకు వచ్చారు. ఇది గమనించిన రైతులు జెసిబి వాహనాలను అడ్డగించి మండల రెవెన్యూ అధికారి సుమన్ కు రైతులు సవివరంగా తమకు రావలిసిన డబ్బులు ఇచ్చిన తరువాతనే మీరు పనులు మొదలు పెట్టాలి అని చెప్పి వచ్చిన వాహనాలకు అడ్డుగా నిలిచారు. దీంతో ఎమ్మార్వో సుమన్ ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేసి త్వరలోనే మీకు రావలసిన పరిహారం అందేల చూస్తామని చెప్పి అక్కడి నుండి అధికారులు వాహనాలతో తిరిగి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు

అధిక పాల దిగుబడి పై అవగాహన -పశు వైద్యాధికారి డాక్టర్ శివరాజ్



డిసెంబర్ 17 (నేటి శుభోదయ ప్రతినిధి ) మిడ్జిల్ : మిడ్జిల్ మండలం వెలుగోముల గ్రామంలో 72 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చర్యలు పశు వైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కృత్రిమ గర్భాదారణ ద్వారా ఆడ దూడలను పెంచడం, దాణ ని సమపాలలో అందించడం, దూడల సంరక్షణ సస్యరక్షణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. పశువులలో ఎలాంటి అనారోగ్య సమస్యలు కనిపించిన వైద్యాధికారి సలహా మేరకు వైద్యం చేయించడం ద్వారా పశువుల పాల దిగుబడిన పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విజయ డైరీ గ్రామ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ రవికుమార్, శ్రీనివాసులు-ఎల్ఎస్ఏ, సత్యం, గోపాలమిత్రులు-నరసింహ, యాదగిరి, వేణుగోపాల్ పాల్గొనడం జరిగింది...



## మేడిగడ్డ తాండలో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వే

ఎంపీడీఓ కుసుమ మాధురి

(నేటి శుభోదయ): డిసెంబర్-17 ఆమనగల్లు: కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఎంపీడీఓ కుసుమ.మాధురి ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తూ ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ రాథోడ్ మరియు మాజీ ఉపసర్పంచ్ మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# విపత్తుల నివారణపై విద్యార్థులకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన సదస్సు

## ఎన్డిఆర్ఎఫ్ టీం లీడర్ బబ్లు బిశ్వాస్ మండల విద్యాధికారి దాసరి లక్ష్మి




మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-17 (నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా, మంథని మండలం గుంజపడుగు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం 10 వ బెటాలియన్ కు చెందిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం అవగాహన సదస్సు నిర్వహించారు.గాయాలు తగిలినప్పుడు రక్తస్రావం కాకుండా




ఏవిధంగా కట్లు కట్టాలి,గుండె ఆగిపోయినపుడు సిపిఆర్ చేయడం,పాము కాటు వేసినపుడు ప్రథమ చికిత్స ,పిడుగులు పడినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అగ్నిప్రమాదాలు ,వరదలు ,భూకంపాలలాంటి విపత్తు లు జరిగినపుడు తక్షణం వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా మాక్ డ్రిల్ నిర్వహించారు.దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక విషయాలపై అవగాహన పొందారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ.....ఇట్లాంటి అవగాహన కార్యక్రమాల వలన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడం తో పాటు ఏదైనా విపత్తులు సంభవించినపుడు తమను తాము కాపాడుకోవడంతో పాటు తమ చుట్టూ వున్నా అనేక మంది ని కాపాడడానికి తోడ్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్డిఆర్ఎఫ్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రంలో 10 వ బెటాలియన్ ఎన్డిఆర్ఎఫ్ టీం లీడర్ బబ్లు బిశ్వాస్,ఉపాధ్యాయులు కర్రు సురేష్,సంగీత,రవి,విస్వామి,రవీందర్,కే.స్వామి సమ్మయ్య,భూమయ్య,నరేందర్,విజయలక్ష్మి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు


# మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తండ్రి మృతి

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్,అంజయ్య యాదవ్





(నేటి శుభోదయ): తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి చిపిరి జంగయ్య యాదవ్ మృతి చెందడంతో వారి స్వగ్రామం వెల్జాల్లో




నిర్వహించిన దహన సంస్కారాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, కేశంపేట్ ఎంపీపీ రవీందర్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం.అంబాజీ, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం



(నేటి శుభోదయ): డిసెంబర్-17 కడ్తాల్:కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.డా,,ఉప్పల అఖిల్ సమక్షంలో దాదాపు 312 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి జబ్బులు తగ్గే విధంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.వైద్య శిబిరాన్ని ఉప్పల వెంకటేష్,దశరథ్ నాయక్ పరిశీలించి గ్రామస్థులకు,వృద్దులకు,యువకులకు,మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్,కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్,జోగు వీరయ్య,మాజీ సర్పంచ్ లాలికోట నర్సింహ్మా,కోటేశ్,నరేష్,ప్రశాంత్, హుస్సేన్,కృష్ణ,గోపాల్,జంగయ్య,శంకరయ్య శ్రీశైలం, వగ్గు మహేష్,శేఖర్,తిరుపతి లు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపిన కేశంపేట మండల సర్పంచులు



కేశంపేట(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో, సర్పంచులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి నిన్న అసెంబ్లీలో ప్రస్తావించిన మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావుకి కేశంపేట మండలం సర్పంచులు కామ్లెకార్ నవీన్ కుమార్, తలసాని వెంకట్ రెడ్డి, తోట ఆంజనేయులు, తిరుమల రెడ్డి శ్రీనివాస్ కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థిని ఆత్మహత్య

డిసెంబర్ 17 ( నేటి శుభోదయ ప్రతినిధి) మిడ్జిల్: మిడ్జిల్ మండల్ దోనూరు గ్రామానికి చెందిన శ్రీలత వయస్సు 16 సం,, తండ్రి బాలరాజు కులము ముదిరాజ్ జడ్చర్లలో బీసీ హాస్టల్ లో ఉంటూ జడ్చర్ల ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుచున్నది . మంగళవారం సుమారు మూడు గంటల సమయంలో దోనూరు సొంత ఇంటికి వచ్చి ఇంట్లో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నది ప్రాణాపాయ స్థితిలో తల్లిదండ్రులు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా హాస్పిటల్లో మృతి చెందినట్లు, మరియు మతిగల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శివ నాగేశ్వర నాయుడు తెలిపారు.

# సేవాలాల్,జగదాంబ ఆలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

(నేటి శుభోదయ): డిసెంబర్-18: కడ్తాల్:మండలంలోని సలార్ పూర్ గ్రామంలో



సేవాలాల్,జగదాంబ ఆలయానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారారూ ,,40,000/- విరాళాన్ని అందించింది.ఆలయ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం కోసం బోర్ మోటార్,పంప్ సెట్ లను ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఆలయానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ట్రస్ట్ మంచినీటి సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించింది.దైవభక్తితో ఏ పని చేసినా అందులో విజయం సాధిస్తామని ట్రస్ట్ చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలీ పంతు,మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్,సాయిలు,నాయకులు బాబా,ప్రకాష్,పకీర చందు,జగన్,గోపాల్,మల్లేష్,రాజు, దసరు,హైదర్, శ్రీశైలం,శ్రీను,రాములు, హైదర్,జేమ్లా,రవి,కిమ్యు, కార్దియా నాయకులు తదితరులు.

# మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ తో మహీంద్రా ఫైనాన్స్ భాగస్వామ్యం

## , 2024 మహీంద్రా ఫైనాన్స్ వినియోగదారులకు మాగ్మా హెచ్ డిఐ అనుకూలిత ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించేందుకు భాగస్వామ్యం ఆవిష్కరణాత్మక జనరల్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను కూడా అందించనుంది

సాధనాల వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి డిసెంబర్ 17హైదరాబాద్, డిసెంబర్ 17: భారతదేశ జనరల్ ఇన్సూరెన్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ అయిన మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ మరియు దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా ఫైనాన్స్ మధ్య కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా, మాగ్మా హెచ్ డిఐ మహీంద్రా ఫైనాన్స్ వినియోగదారులకు మోటార్ మరియు నాన్-మోటార్ విభాగాల్లో అనుకూలీకరించిన ఇన్సూరెన్స్ ఉత్పత్తుల ప్యాకేజీని అందిస్తుంది. ఈ ఒప్పంద సంతక కార్యక్రమంలో మహీంద్రా ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ రాహుల్ రిబెల్లో మరియు మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ రాజీవ్ కుమారస్వామి సహా ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాహుల్ రిబెల్లో, మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ, మహీంద్రా ఫైనాన్స్, మాట్లాడుతూ, “మా వినియోగదారులకు అనుకూలిత జనరల్ ఇన్సూరెన్స్ కవరేజీని అందించేందుకు మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్తో భాగస్వామ్యం చేయడం మాకు ఆనందంగా ఉంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇన్సూరెన్స్ రంగానికి చేరువ చేసి, అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి బాధ్యతాయుతమైన ఆర్థిక పరిష్కార భాగస్వామిగా మారుతామని మా కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది” అన్నారు. మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ రాజీవ్ కుమారస్వామి, మాట్లాడుతూ, “మహీంద్రా ఫైనాన్స్తో మా భాగస్వామ్యం ‘2047 నాటికి అందరికీ ఇన్సూరెన్స్’ అనే ఇన్సూరెన్స్ రంగ దృష్టిని ముందుకు తీసుకువెళ్లే దిశగా కీలకమైన అడుగు. అనుకూలమైన ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించడం ద్వారా, మా వినియోగదారుల ఆర్థిక భద్రతను పెంచడంలో మరియు వారి జీవితంలోని అనిశ్చితులను అధిగమించేందుకు అవసరమైన మనశ్శాంతిని కల్పించడంలో మేము కట్టుబడి ఉన్నాము” అన్నారు. మహీంద్రా ఫైనాన్స్ విస్తృత పరిధి మరియు మాగ్మా హెచ్ డిఐ ఇన్సూరెన్స్ నైపుణ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా, ఈ భాగస్వామ్యం భారతదేశవ్యాప్తంగా వినియోగదారుల అనుభవాన్ని మరియు ఆర్థిక భద్రతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది.

## కొత్త బోర్ మోటర్, స్టార్టర్ ను పెట్టించిన మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్






మంథని, చేరాల రవీందర్ డిసెంబర్ -17(నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంట గూడెం కాళ్ళ బాపు ఇంటి సమీపంలో బోర్ మోటర్ స్టార్టర్ చెడిపోవడంతో నీళ్లు లేక ఇబ్బంది కలగడంతో స్థానిక ప్రజలు మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి కొత్త బోర్ మోటర్, స్టార్టర్ పెట్టించడం తో ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ గంట శ్రావణ్, గంట శ్రీశైలం లతో పాటు స్థానికులు ఉన్నారు.

# బిజెపి పార్టీ బూత్ కమిటీల నియామకం



(నేటి శుభోదయ): డిసెంబర్-17: వెల్దండ:నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు కుర్మిద యాదగిరి సమక్షంలో కంటోని పల్లి 156వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కంఠం శివ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా తోట ప్రణీత్,పెద్ది వెంకటేష్,ప్రధాన కార్యదర్శి కంఠం కొండల్,మన్ కీ బాత్ ప్రముఖ్ మట్ట శివ,సోషల్ మీడియా కన్వీనర్ తోట శివ ను ఎన్నుకోవడం జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



(నేటి శుభోదయ): తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన బంగరిగళ్ల యాదయ్య మొన్న రాత్రి మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయం అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000/- రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు,బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి,కటికెల మల్లేష్ యాదవ్, బంగరిగల్ల ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ 156 బూత్ కమిటీ నియామకం

## అధ్యక్షునిగా కంఠం శివ ప్రసాద్



(నేటి శుభోదయ): డిసెంబర్-17 వెల్దండ:నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన కంఠం శివ ప్రసాద్ ను 156 వ బూత్ కమిటీ అధ్యక్షుడి గా నియమించడం జరిగింది.నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు కుర్మిద యాదగిరికి రుణపడి ఉంటానని మరియు మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి కి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి బూత్ స్థాయి లెవెల్లో కార్యకర్తలను పటిష్టం చేస్తానని,నాకు పార్టీలో ఏ పదవి బాధ్యతలు అప్పగించిన విధేయతతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

# పూరీ రత్నభాండాగారం మరమ్మతులు షురూ




విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారాన్ని ఈఏడాది జులైలో తెరిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పురావస్తుశాఖ ఆధ్వర్యంలో తాజాగా ఆలయ రత్న భాండాగారం మరమ్మతు పనులు ప్రారంభమైనట్లు మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ వెల్లడించారు. మరమ్మతుల కోసం మూడు నెలలు పడుతుందని పురావస్తు అధికారులు తెలిపారని.. అయితే, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు.

# పల్లాకు మంత్రి పదవి!?



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీలో టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలుస్తోంది. నాగబాబుతో పాటే ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. నాగబాబుతో కలిపితే నిబంధనల ప్రకారం 25 మంత్రులు ఉంటారు. దీంతో పల్లా కోసం సరిగా పనిచేయని ఓ మంత్రిపై వేటువేసేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు వినికిడి. అలాగే, ఇతర వ్యవహారాల్లో వేలుపెట్టే మంత్రులపై వేటు వేసి కొత్తవారిని తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్సులు



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపిఎస్ఆర్టీసీ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు, కండక్టర్లకు రోజుకు రూ.150 చొప్పున నైటౌట్ అలవెన్సులు ఇవ్వాలని నిర్ణయించారు. గతంలో ఆర్టీసీ కార్పొరేషన్గా ఉన్నప్పుడు ఈ అలవెన్సులు ఉండగా, వైసీపీ హయాంలో ప్రభుత్వంలో విలీనం చేయడం తో ఎత్తివేశారు. దాన్నిఇప్పుడు తిరిగి అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. దీని వల్ల ఉద్యోగులకు నెలకు రూ.5వేల నుంచి రూ.6వేలు అదనంగా అందనున్నాయి.

# అరకులో 3.8 ఉష్ణోగ్రత

## రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో 3.8 ఉష్ణోగ్రత నమోదైంది ఈ ఏడాది ఏజెన్సీ వ్యాప్తంగా సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే తొలిసారి. జి.మాడుగులలో 4.1, డుంబ్రిగుడలో 6, జీకే వీధిలో 7.3 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితో పాటు ఉదయం 10 గంటల వరకు పొగమంచు వీడటం లేదు. బుధవారం నుంచి చలి స్వల్పంగా తగ్గే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

# నేడు టీడీపీలోకి వైసీపీ మాజీ మంత్రి ఆళ్ల నాని



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీ మాజీ మంత్రి, ఏలూరు వైసీపీ మాజీ ఎంఎల్ఏ ఆళ్ల నాని నేడు టీడీపీ పార్టీలో చేరుతున్నారు. అమరావతిలో చంద్రబాబు సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకుంటారు. టీడీపీ అధిష్ఠానం సూచన మేరకు ఆళ్ల నాని చేరికకు తాను అంగీకరించినట్లు ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యమని చెప్పారు. కానీ నాని చేరికపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తి తో ఉన్నారని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు.

## దశ వ్యాప్తంగా క్లెయిమ్ చేసుకోని నిధులు రూ.880 కోట్లు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): న్యూఢిల్లీ : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్లో కాలపరిమితి గడువు పూర్తయ్యాక (మెచ్యూర్టీ) ఎవరూ క్లెయిమ్ చేసుకోని (అన్ క్లెయిమ్డ్) బీమా పరిహార నిధులు రూ.880.93 కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ లెక్కల ప్రకారం గడువు తీరినా బీమా ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోని పాలసీదార్లు 3,72,282 మంది ఉన్నట్లు మంత్రి లోక్ సభలో పేర్కొన్నారు.

# యూపీ సీఎం ని కలిసిన

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ ను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు మాధవనాయుడు కలిశారు. అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాల్లో తెలుగు సమాచార కేంద్రాల ఏర్పాటు, భక్తుల వసతి, భోజన సౌకర్యాల భవనం కోసం ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి యూపీ సీఎం ఆదిత్య నాధ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ఏపీలో 53 బార్లకు రీనోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీ రాష్ట్రంలో 53 బార్ల వేలం కోసం ఏపీ ఎక్సైజ్ శాఖ రీనోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు గడువుగా నిర్ణయించారు. ఈ నెల 23న దరఖాస్తులను పరిశీలిస్తారు. ఈ నెల 24న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ వేలం నిర్వహిస్తారు. ఎంపికైన వారికి అధికారులు లైసెన్సులు జారీ చేయనున్నారు.

# ఏపీలో ఐదేళ్లలో ఆర్టీసీ లో అన్నీ విద్యుత్ బస్సులే




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన విద్యుత్ వాహనాల విధానం 2024-29కి అనుగుణంగా 2029 నాటికి సంస్థలో అన్నీ విద్యుత్ బస్సులే నడపాలని భావిస్తున్నారు. అప్పటికల్లా ర్ టీసీ సొంత బస్సులు 10,155, అద్దెవి 2,562 కలిపి మొత్తం 12,717 బస్సులూ విద్యుత్వే ఉండాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో 11నగరాలకు ప్రధానమంత్రి ఈ-బస్ సేవ పథకం కింద 750 విద్యుత్ బస్సులు అద్దె ప్రాతిపదికన మంజూరు అయ్యాయి.

# రాష్ట్రంలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు!

## జనవరి 1 నుంచి అమలు అయ్యే అవకాశం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాల్లో ఒకేసారి భూమి రిజిస్ట్రేషన్ ఛార్జీలు 15% వరకు పెరిగే అవకాశముంది. భూమి విలువల పెంచుతున్నట్లు కలెక్టర్ల ప్రతిపాదనలకు జిల్లా కమిటీల ఆమోదం లభించగా, ఈ నెల 20న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని నోటీసు బోర్డుల్లో సవరణ వివరాలు అంటించనున్నారు. 24 వరకు అభ్యంతరాలు, సలహాల స్వీకరణ.. 27న పరిశీలన చేయనున్నారు. కొత్త ఏడాది నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి.

# అతి పెద్ద ఐస్‌బర్గ్... మళ్లీ కదిలింది!

## ఏ23ఏ ఐస్‌బర్గ్ అంతిమయాత్ర?

## వెచ్చని సముద్రజలాల వైపు పయనం

## త్వరలో పూర్తిగా కరిగి కనుమరుగు

ఏ23ఏ. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఐస్‌బర్గ్. తాజా కొలతల ప్రకారం దాని విస్తీర్ణం 3,672 చదరపు కిలోమీటర్లు! చూపు తిప్పుకోనివ్వని ఆర్చిలు, అందమైన గుహలతో పర్యాటకులకు ఎంతగానో ఆకర్షిస్తూ ఉంటుంది. ఇది 1986లో ఫిల్క్నర్ రోన్ మంచుఫలకం నుంచి విడివడింది. కొన్నాళ్లపాటు కాస్త దూరం కదిలాక అంటార్కిటికాలోని వెడ్డెల్ సముద్ర ఉపరితలంపై సెటిలైపోయింది. 30 ఏళ్లపాటు అక్కడే స్తబ్ధుగా ఉండిపోయింది. అందులోని అందమైన గుహలను, దాని పొడవునా ఏర్పడే రకరకాల ఆకృతుల మంచు ఆర్చిలను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచీ ఏటా పర్యాటకులు పోటెత్తుతుంటారు. అలాంటి ఏ23ఏ 2020లో స్వల్పంగా కరిగిపోవడంతో మళ్లీ కదలడం మొదలు పెట్టింది. అంటార్కిటికాలోని టైలర్ కాలమ్‌లో ఉపరితలానికి తాకడంతో కొద్ది నెలలుగా అక్కడే నిలిచిపోయింది. మంచు కరుగుతుండటంతో కొద్ది రోజులుగా అది మళ్లీ కదలడం మొదలుపెట్టినట్టు బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే (బీఏఎస్) బృందం వెల్లడించింది. "ఏ23ఏ ఐస్‌బర్గ్ సముద్ర ప్రవాహాల తాకిడికి క్రమంగా వెచ్చని జలాలవైపు సాగుతోంది. సౌత్ జార్జియాలోని మారుమూల దీవుల గుండా వెళ్తూ క్రమక్రమంగా కరిగి కొన్నాళ్లలో పూర్తిగా కనుమరుగవుతుంది"అని ప్రకటించింది. దాంతో సైంటిస్టులందరి దృష్టి దానిమీదే కేంద్రీకృతమైందిప్పుడు. ఏ23ఏను సైంటిస్టులు 1986లో తొలిసారిగా గమనించారు. అప్పట్లో అది 3,900 చ.కి.మీ. పై చిలుకు విస్తీర్ణంతో ఉండేది. నాటినుంచీ చాలాకాలం పాటు ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఐస్‌బర్గ్‌గా నిలుస్తూ వచ్చింది. మధ్యలో దానికంటే పెద్ద పరిమాణంలో ఏ68 (2017లో), ఏ76 (2021లో) వంటివి పుట్టుకొచ్చినా అవన్నీ చూస్తుండగానే కరిగి చిన్నవైపోయాయి. ఏ23ఏ దర్జా మాత్రం అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజా కదలికల పుణ్యమా అని అది ఇక మూణ్నాళ్ల ముచ్చటేనంటున్నారు సైంటిస్టులు. అయితే అది కరగడం వల్ల సముద్రమట్టం పెరగడం వంటి ముప్పు ఉండకపోవచ్చని వాళ్లు చెబుతున్నారు. ఏ23ఏ కరుగుదలకు గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులే కారణమని వాపోతున్నారు.

# ఆప్ ఎమ్మెల్యేను నిర్బంధించిన గుజరాత్ పోలీసులు

గాంధీనగర్ : గిరిజన నేత, ఆప్ ఎమ్మెల్యే చైతర్ వాసవను మంగళవారం గుజరాత్ పోలీసులు నిర్బంధించారు. ఆయనతో పాటు సుమారు 100 మంది అనుచరులు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఓ కేసుకి సంబంధించి భరూచ్‌లోని పోలీస్ స్టేషన్‌లో లంగిపోయేందుకు వెళుతున్న ఆయనను నర్మదా జిల్లాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు సమాచారం లేకుండా పోలీస్ స్టేషన్ ఎదుట హాజరయ్యేందుకు వెళుతున్నారని, శాంతి భద్రతల దృష్ట్యా ఆయనను అదుపులోకి తీసుకున్నామని దేడియాపాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ పాండ్య తెలిపారు. డిసెంబర్ 3న భరూచ్ జిల్లాలోని అంకలేశ్వర్ జిఐడిసి (గుజరాత్ ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)లోని పారిశ్రామిక యూనిట్‌లో బాయిలర్ పేలడంతో నలుగురు కార్మికులు మరణించారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించేందుకు చైతర్ వాసవ్ వెళ్లారు. అయితే పారిశ్రామిక యూనిట్ ఆవరణలోకి ఎమ్మెల్యే తన మద్దతుదారులతో అనధికారికంగా ప్రవేశించారంటూ చైతర్ వాసవపై డిసెంబర్ 10న పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, ఇతర అధికారులను విధులు నిర్వహించకుండా అడ్డుకోవడం, ఫ్యాక్టరీ అధికారులను బెదిరించడం, పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల కుటుంబసభ్యులను రెచ్చగొట్టారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. ఇటీవలి కాలంలో గాలి నాణ్యతలు మెరుగుపడినా.. మంగళవారం నాటికి మళ్లీ గాలి నాణ్యతలు క్షీణించాయి. ఈరోజు ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 421 వద్ద నమోదైందని, తీవ్రస్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యాయని కమిషనర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) వెల్లడించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగీర్‌పురి, అలీపూర్‌లలో 400-470 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని సిఎక్యూఎం తెలిపింది. ఢిల్లీలో సాధారణ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్ నమైదనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

# ఈ-విధాన్ ప్రాజెక్ట్‌పై ఏపీ ఒప్పందం

## వైఎస్సార్ సీపీ ఎంపీల ప్రశ్నలకు రాజ్యసభలో కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ: శాసన, శాసన మండలిలో ఈ-విధాన్ ప్రాజెక్ట్ అమలుపై ఏపీతో పాటు 26 రాష్ట్రాలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురగన్ తెలిపారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ-విధాన్ ప్రాజెక్ట్ అంశంపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### డ్రోన్ల ఉత్పత్తి ప్రోత్సాహకం

ఏపీలో డ్రోన్లు, డ్రోన్ల భాగాల కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం (పీఎల్ఐ) కింద మూడేళ్లకు రూ.120కోట్లు ప్రకటించినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర మోహల్ తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### మహారాష్ట్రలోని ఆరు జిల్లాలకు గోదావరి నీళ్లు

గోదావరి బేసిన్‌లోని ప్రాణహిత ఉప బేసిన్‌లోని వైన్ గంగా నదిపై ఉన్న గోసిఖర్డ్(ఇందిరా సాగర్) ప్రాజెక్ట్ నుంచి 1,772 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించి మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలోని ఆరు జిల్లాలకు సరఫరా చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి తెలిపారు. వైన్‌గంగా-నల్లంగా నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌పై వైఎస్సార్ సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### 73.22లక్షల మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలు

దేశవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల్లో 73,22,965లక్షల మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలు నోటిపై చేసినట్లు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ ఎస్.నిరంజన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### స్మార్ట్ సిటీ కింద 47 ప్రాజెక్ట్‌లు..


విశాఖపట్నం, కాకినాడ, అమరావతి, తిరుపతి నగరాల్లో రూ.6,616కోట్లతో 281 స్మార్ట్‌సిటీ ప్రాజెక్ట్‌లను ప్రారంభించగా.. దాదాపు 83శాతం పూర్తి అయినట్లు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. 'అమరావతిలో రూ.930కోట్లతో 20 ప్రాజెక్ట్‌లను ప్రారంభించగా.. రూ.746కోట్ల వ్యయంతో 14 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.184కోట్లతో ఆరు ప్రాజెక్ట్‌ల నిర్మాణం జరుగుతోంది. కాకినాడలో రూ.1,908కోట్లతో 92 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,722.97కోట్లతో 79 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.185.12కోట్లతో 13 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి. తిరుపతిలో రూ.2,082.75కోట్లతో 104 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,610.65కోట్లతో 79 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.472.10కోట్లతో 25 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి. ఇక విశాఖపట్నంకు రూ.1,695.23కోట్లతో 65 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,573.58కోట్లతో 62 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.121.65కోట్లతో 3 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి' అని కేంద్ర మంత్రి తెలిపారు.

### 241.4వేల మంది ఎల్‌పీజీ సబ్సిడీని వదులుకున్నారు

ఏపీలో 2,41.4వేల మంది తమ ఎల్‌పీజీ సబ్సిడీని వదులుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ పరిమళ్‌నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

# ఆ లేఖల్లో ఏముంది..

## నెహ్రూ లేఖలపై రాజకీయ రగడ
## పీఎం మ్యూజియం నుంచి సోనియా చెంతకు
## 2008లో యూపీఏ హయాంలో ఉదంతం
## తిరిగివ్వాలని కోరిన మ్యూజియం వర్గాలు
## వాటిలో ఎడ్వినా-నెహ్రూ రాసుకున్న లేఖలు
## మరోసారి తెరపైకి వారిద్దరి సాన్నిహిత్యం
## వ్యక్తిగత ఆస్తి కాదు, తిరిగివ్వాల్సిందే: బీజేపీ



దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ లేఖలు మరోసారి వార్తల్లోకెక్కాయి. స్వాతంత్ర్య పోరాట సమయంలో పుంఖానుపుంఖాలుగా ఆయన రాసిన లేఖలు అనంతర కాలంలో ఎంతగానో ప్రసిద్ధికెక్కాయి. బ్రిటిషర్ల చెరలో జైలు జీవితం అనుభవిస్తూ కూతురు ఇందిరకు రాసిన లేఖలైతే సంకలనాలుగా వెలువడి ఎంతో ఆదరణ కూడా పొందాయి. జయప్రకాశ్ నారాయణ్ వంటి రాజకీయ ఉద్దండులు మొదలుకుని భౌతికశాస్త్ర దిగ్గజం ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ దాకా ప్రముఖులెందరితోనో నెహ్రూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు లోకప్రసిద్ధం. చక్కని రచనా శైలికే గాక అద్భుతమైన అభివ్యక్తికి వాటిని నిలువెత్తు నిదర్శనంగా చెబుతుంటారు. నెహ్రూ తదనంతరం ఆయన లేఖలన్నింటినీ ప్రధానమంత్రి మ్యూజియం, లైబ్రరీ (పీఎంఎంఎల్)లో భద్రపరిచారు. అయితే యూపీఏ హయాంలో 2008లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ వాటన్నింటినీ తన నివాసానికి తరలించిన వైనం ఇప్పుడు రాజకీయ రగడకు దారితీస్తోంది. నెహ్రూ లేఖలతో కూడిన ఏకంగా 51 పెట్టెలను తన సోనియా తరలించుకుని వెళ్లారని బీజేపీ ఆరోపిస్తోంది. వాటన్నింటినీ తిరిగివ్వాల్సిందిగా పీఎంఎంఎల్ తాజాగా సోనియాను కోరింది. కనీసం జిరాక్సుల్లో, పీడీఎఫ్‌లో అయినా అందజేస్తే భద్రపరుస్తామంటూ విజ్ఞప్తి చేసింది. దాంతో, "అసలు నెహ్రూ లేఖలను సోనియా పనిగట్టుకుని తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? అందుకెవరు అనుమతించారు? 16 ఏళ్లుగా తన వద్దే ఎందుకు ఉంచుకున్నారు? ఎందుకు తిరిగివ్వడం లేదు? అంతగా దాచాల్సిన అంశాలు ఆ లేఖల్లో ఏమున్నాయి?" వంటి అనేకానేక ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. వీటికి సమాధానంగా అన్ని వేళ్లూ నెహ్రూ-ఎడ్వినా లేఖలవైపే చూపిస్తుండటం విశేషం. ఎడ్వినా నాటి వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటెన్ భార్య. ఆమెకు, నెహ్రూకు మధ్య చాలా సాన్నిహిత్యం ఉండంటారు. "నిజానికిది బహిరంగ రహస్యమే. అప్పట్లో రాజకీయ వర్గాల్లో నిత్యం అందరి నోళ్లలోనూ నానిన అంశం కూడా" అని చరిత్రకారులు కూడా చెబుతారు. "నెహ్రూ, ఎడ్వినా సాన్నిహిత్యానికి వారి నడుమ సాగిన లేఖలు అద్దం పట్టాయి. దాంతో అవి వెలుగు చూడకూడదని సోనియా భావించారు. అందుకే వాటితో పాటు అన్ని లేఖలనూ పీఎంఎంఎల్ నుంచి తరలించుకుపోయారు" అని బీజేపీ ఆరోపిస్తోంది. 'గాంధీ%-%నెహ్రూ కుటుంబం' అంటూ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ అవకాశం దొరికినప్పుడల్లా పదునైన విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ లేఖల రగడ ఎంత దూరం వెళుతుందన్నది ఆసక్తికరంగా మారింది. సోనియా తరలించుకుపోయిన నెహ్రూ లేఖలన్నింటినీ తిరిగి ఇప్పించాలంటూ ఆమె కుమారుడు, విపక్ష నేత రాహుల్‌గాంధీకి పీఎంఎంఎల్ సభ్యుడు, చరిత్రకారుడు రిజ్వాన్ కాద్రీ డిసెంబర్ 10న లేఖ రాశారు. "అవన్నీ ఎడ్వినా, ఐన్‌స్టీన్, జేపీ, పద్మజా నాయుడు, విజయలక్ష్మీ పండిట్, అరుణా అసఫ్ అలీ, బాబూ జగ్జీవన్‌రాం, జేబీ పంత్ తదితరులకు నెహ్రూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు. 1971లో ఇందిర వాటిని పీఎంఎంఎల్ (అప్పట్లో నెహ్రూ మ్యూజియం)కు అప్పగించారు. అవి పీఎంఎంఎల్‌లో ఉంటే స్కాలర్లకు, పరిశోధకులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. దాంతో నెహ్రూతో ఎడ్వినా సాన్నిహిత్యం ఆయన మరణించిన 80 ఏళ్ల తర్వాత మరోసారి తెరపైకి వచ్చింది. మిగతా లేఖల సంగతి ఎలా ఉన్నా గత చరిత్ర, బీజేపీ ఆరోపణల పుణ్యమా అని నెహ్రూ-ఎడ్వినా లేఖలపైనే అందరికీ ఆసక్తి నెలకొంది. "వాటిలో అంత గోప్యంగా ఉంచాల్సిన అంశాలేమున్నాయి? ఎందుకు వాటిని సోనియా తన ఇంట్లో దాచిపెట్టుకున్నారు? ఆమె బదులిచ్చి తీరాలి" అంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ డిమాండ్ చేయడం విశేషం. పార్టీ మరో అధికార ప్రతినిధి సంబిత పాత్ర కూడా సోమవారం ఏకంగా లోక్‌సభలోనే ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై సరైన చర్యలు తీసుకుంటామంటూ కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ బదులివ్వడం విశేషం. అనంతరం పాత్ర మీడియాతో కూడా దీనిపై మాట్లాడారు. "నెహ్రూ లేఖలు గాంధీ కుటుంబపు వ్యక్తిగత ఆస్తి కాదు. దేశ సంపద. వాటిని బయట పెట్టడానికి గాంధీ కుటుంబం వెనకాడుతుండటం ఎన్నో సందేహాలకు తావిస్తోంది. సరిగ్గా పీఎంఎంఎల్‌లోని లేఖల డిజిటైజేషన్ ప్రక్రియ మొదలు పెట్టే ముందే నెహ్రూ లేఖలను సోనియా తీసుకెళ్లారు. వాళ్లేం దాస్తున్నారో తెలుసుకోవాలని దేశం భావిస్తోంది" అన్నారు.

### 'గాఢమైన' బంధం

నెహ్రూ, ఎడ్వినా మధ్య నడిచిన లేఖలు ఇప్పుడు ఎవరికీ అందుబాటులో లేవు. అయితే ఎడ్వినా కూతురు పమేలా హిక్స్ తదితరులు వాటికి సంబంధించిన పలు విశేషాలను గతంలో పంచుకున్నారు. నెహ్రూ, ఎడ్వినా మధ్య 'అత్యంత గాఢమైన' బంధం కొనసాగిందని పమేలా తన పుస్తకంలో స్పష్టంగా పేర్కొనడం విశేషం! "నా తల్లి, నెహ్రూ పరస్పరం ఎంతగానో ప్రేమించుకున్నారు. ఒకరంటే ఒకరికి చెప్పలేనంత గౌరవాభిమానాలుండేవి. దీన్ని నేను ఎన్నోసార్లు గమనించాను. మా అమ్మ తానెంతగానో తపించిన ఆదర్శ సాహచర్యాన్ని పండిట్‌జీ (నెహ్రూ) రూపంలో పొందింది. అయితే వారిద్దరి మధ్య శారీరక బంధానికి అంతగా అవకాశం లేకపోయింది. నిత్యం తమను చుట్టుముట్టి ఉండే సిబ్బంది తదితరుల వల్ల ఏకాంతం దొరకడం గగనంగా ఉండేది. ఎడ్విన్ భారత్ వీడేముందు నెహ్రూకు ఓ ఉంగరమివ్వాలని భావించారు. తీసుకుంటారో లేదోనని చివరికి ఆయన కుమార్తె ఇందిరకు ఇచ్చి వెళ్లారు" అని పమేలా చెప్పుకొచ్చారు. నెహ్రూ తన వీడ్కోలు ప్రసంగంలోనూ ఎడ్వినాను ఆకాశానికెత్తిన వైనాన్నీ ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# నీటి కాలుష్యమే పొట్టన పెట్టుకుంది...
# వీడిన 350 ఏనుగుల మృతి మిస్టరీ



బోట్స్‌వానాలో 2020లో ఏనుగుల మూకు మ్మడి మరణం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఒకేసారి ఏకంగా 350 ఏనుగులు అనుమానాస్పద స్థితిలో మరణించడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమ య్యాయి. ఈ ఉదంతంపై లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధనలు జరిపింది. ఆ ఏనుగుల మరణాల వెనుక మిస్టరీ నాలుగేళ్లకు వీడింది. అడవిలోని నీటి గుంతలు కలుషితమవడమే ఏనుగుల మృతికి కారణమని అధ్యయన బృందం తెలిపింది. "సైనో బ్యాక్టీరియా విడుదల చేసిన సైనో టాక్సిన్లు నీటిపై విషపూరిత నురగకు కారణమయ్యాయి. అదే ఏనుగుల మరణానికి దారి తీసింది" అని వెల్లడించింది.

### వర్షాధారిత గుంతల వల్లే.

ఒకవాంగో డెల్టాలోని 6 వేల చదరపు కిలోమీట ర్ల పరిధిలో 20 నీటి గుంతలు కలుషితమైనట్టు అధ్యయనంలో తేలింది. ఆ నీటిని తాగాక 88 గంటల్లోనే ఏనుగులు చనిపోయినట్టు అంచనా వేసింది. అవి శాశ్వత నీటి వనరులు కావు. కేవ లం వర్షాధారిత గుంతలు. వాటివల్లే ప్రమాదం జరిగిందని అధ్యయన సారథి శాస్త్రవేత్త డేవిడే లోమియో చెప్పారు. చనిపోయిన ఏనుగులు వేర్వేరు వయసులవి. పైగా వాటి దంతాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. కనుక వాటిని వేటాడారన్న వాదన సరికాదు" అని తెలిపారు.

### ఆల్గే పెరుగుదలకు కారణం?

సైనో బాక్టీరియాగా పిలిచే నీలం-ఆకుపచ్చ ఆల్గే లో అన్నిరకాలూ విషపూరితం కావు. కొన్నిరకాల సైనోబాక్టీరియా నిలకడగా ఉన్న నీటిలో ఒక రకమైన ప్రాణాంతక ఆల్గల్ బ్లూమ్స్ (హెచ్ఏబి) ను ఉత్పత్తి చేస్తుంది. బోట్స్‌వానాలో 2019లో అస్సలు వానల్లేవు. 2020లోనేమో విపరీతంగా వానలు పడ్డాయి. "అధిక వర్షపాతంతో భూమి నుంచి భారీ అవక్షేపాలతో పాటు పోషకాల పునరుత్పత్తి విపరీతంగా జరిగింది. అదే ఆల్గల్ పెరుగుదలకు కారణమైంది" అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల భవిష్యత్తులో ఇలాంటివి తరచూ జరగవచ్చని హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల అతివృష్టి, అనావృష్టితో ఆఫ్రికా దక్షిణ భాగం వైరుధ్య వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటోందని వారంటున్నారు. "ఇదే నీటిపై ప్రభా వం చూపుతోంది. దాంతో జంతువులు విపత్కర పరిణామాలను ఎదుర్కొంటున్నాయి" అని తెలిపారు. అడవులు, పార్కుల్లోని నీటి వనరుల నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం చాలా అవసరమన్నారు.

## అమెరికాలో మళ్లీ కాల్పుల మోత - ఐదుగురు మృతి




విస్కాన్సిన్ (అమెరికా) : అగ్రరాజ్యం అమెరికాలోని మళ్లీ కాల్పుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు జరిగాయి. 12వ తరగతి విద్యార్థి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారందరినీ స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితుడు సైతం మృతుల్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సంబంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటుచేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్‌లు, ఫైరింజన్లు పాఠశాలను మోహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యంలో తుపాకీ నియంత్రణ, పాఠశాలల భద్రత యూఎస్‌లో ప్రధాన రాజకీయ, సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలోని పాఠశాలల్లో కాల్పులు ఘటనలు పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు ఓ నివేదిక తెలిపింది.

## బ్యాంకులో రూ.558 కోట్ల దొంగతనం!




ఖాతాదారులకు చెందిన సేఫ్ డిపాజిట్ బాక్స్‌ల నుంచి ఒక బిలియన్ యెన్ (సుమారు 6.6 మిలియన్ డాలర్లు–రూ.558 కోట్లు) సొమ్మును బ్యాంకు ఉద్యోగి దొంగలించినట్లు జపాన్‌లోని ప్రముఖ బ్యాంకు మిత్సుబిషి యుఎఫ్‌జే ఫైనాన్షియల్ గ్రూప్ తెలిపింది. అందుకుగాను అధికారికంగా కస్టమర్లకు క్షమాపణలు చెప్పింది. 60 మంది క్లయింట్‌ల్లో సుమారు 20 మంది ఖాతాల్లో నుంచే 300 మిలియన్ యెన్ (దాదాపు 2 మిలియన్ డాలర్లు–రూ.169 కోట్లు) వరకు దొంగతనాలు జరిగినట్లు ధృవీకరించింది. కస్టమర్లు కోల్పోయిన నగదు పరిహారం కోసం కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంయూఎఫ్‌జీ ప్రెసిడెంట్, సీఈఓ జునిచి హంజావా విలేకరులతో మాట్లాడుతూ..'టోక్యోలోని మిత్సుబిషి యుఎఫ్‌జే ఫైనాన్షియల్ గ్రూప్ బ్యాంకు శాఖల్లో ఈ దొంగతనాలు జరిగాయి. ఏప్రిల్ 2020 నుంచి ఈ సంవత్సరం అక్టోబర్ చివరి వరకు ఈమేరకు ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించాం. సేఫ్ డిపాజిట్ బాక్స్‌లను ఓ మహిళా ఉద్యోగి నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన కీ తనవద్దే ఉంటుంది. ఆ ఉద్యోగి డబ్బు తీసుకున్నట్లు, ఇతర పెట్టుబడులు, తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించినట్లు అంగీకరించింది. వెంటనే ఆమెను ఉద్యోగం నుంచి తొలగించి విచారణ కోసం పోలీసులకు ఫిర్యాదు చేశాం. జరిగిన దొంగతనానికి క్షమాపణలు కోరుతున్నాం. నగదు నష్టపోయిన కస్టమర్లకు పరిహారం చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని చెప్పారు.

## హష్‌మనీ కేసు.. ట్రంప్‌నకు ఎదురుదెబ్బ



న్యూయార్క్:రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టనున్న ట్రంప్‌నకు హష్ మనీ' కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు అనధికారికంగా సొమ్ములు చెల్లించిన కేసులో తనకు ఉపశమనం కల్పించాలని ట్రంప్ తాజాగా కోర్టును అభ్యర్థించారు. ట్రంప్ చేసిన ఈ విజ్ఞప్తిని న్యూయార్క్ కోర్టు జడ్జి తిరస్కరించారు. అధ్యక్షులకు రక్షణ అధికారిక చర్యలకు మాత్రమే ఉంటుందని న్యాయమూర్తి జువాన్ మర్చన్ స్పష్టం చేశారు. అనధికార ప్రవర్తనకు రక్షణ వర్తించదని వ్యాఖ్యానించారు. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌తో ఏకాంతంగ గడిపి ఈ విషయం బయటికి చెప్పకుండా ఉండేందుకు ఆమెకు అనధికారికంగా చెల్లింపులు చేశారని ట్రంప్‌పై కేసు రుజువైంది. ఈ కేసులో ట్రంప్ దోషిత్వం రుజువైనప్పటికీ శిక్ష ఇంకా ఖరారు కాలేదు. ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ జనవరి 20న రెండోసారి అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## విశ్వాస పరీక్షలో షోల్జ్ ఓటమి

### ఫిబ్రవరిలో జర్మనీ పార్లమెంట్ ఎన్నికలు



బెర్లిన్: జర్మనీ చాన్సెలర్ ఒలాఫ్ షోల్జ్ సోమవారం పార్లమెంట్‌లో విశ్వాస పరీక్షలో ఓటమి పాలయ్యారు. యూరప్‌లోనే అత్యధిక జనాభా, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన జర్మనీలో ఫిబ్రవరిలోనే ముందస్తు ఎన్నికలకు ఈ పరిణామం దారి తీయనుంది. మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్ 6న కుప్పకూలింది. రాజ్యాంగం ప్రకారం సభలో విశ్వాస పరీక్ష చేపట్టాల్సి ఉంటుంది. మొత్తం 733 మంది సభ్యులుండే దిగువ సభ బుండెస్టాగ్‌లో సోమవారం షోల్జ్‌కు అనుకూలంగా 207 మంది ఓటేశారు. దీంతో, ఆయన సభ విశ్వాసం పొందలేకపోయినట్లు ప్రకటించారు. విశ్వాసంలో గెలవాలంటే మరో 367 ఓట్ల అవసరముంది. ఫిబ్రవరి 23వ తేదీన ఎన్నికలు జరపాలని ప్రధాన పార్టీలన్నీ ఇప్పటికే ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఉక్రెయిన్‌కు ఆయుధ, ఆర్థిక సాయమందించేందుకు సిద్ధమని ప్రకటిస్తున్న షోల్జ్ 'సోషల్ డెమోక్రాట్'పార్టీకి వచ్చే ఎన్నికల్లో విజయావకాశాలు తక్కువని విశ్లేషకులు అంటున్నారు. ప్రధాన ప్రతిపక్షం యూనియన్ బ్లాక్ ముందంజలో ఉందంటున్నారు.

# చర్చ జరగాలి కానీ, ఇలాగా..?



పార్లమెంట్ శీతకాల సమావేశాలు ఈ సోమవారంతో ఆఖరి వారం వ్యవధిలోకి ప్రవేశించాయి. దేశంలో చలి పెరుగుతుంటే, సభలో వాతావరణం మాత్రం వేగంగా వేడెక్కుతోంది. మొన్న నవంబర్ 26న 75 వసంతాలు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగం అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శల పర్వం చూస్తే ఆ భావనే కలుగుతుంది. లోక్‌సభలో గత శుక్ర, శనివారాలు రాజ్యాంగ చర్చ జరిగితే, ఈ సోమ, మంగళవారాలు రాజ్యసభలో అది కొనసాగుతోంది. 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' బిల్లుకు కావాల్సిన రాజ్యాంగ సవరణ మాట అటుంచితే, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కాక గాంధీల కుటుంబ శ్రేయానికై కాంగ్రెస్ నిస్సిగ్గుగా రాజ్యాంగాన్ని సవరిస్తూ పోయిందని ఆర్థిక మంత్రి ఆరోపించడం తాజాగా అగ్గి రాజేసింది. అనేక జటిల సమస్యలకు రాజ్యాంగ సవరణలే ఏకైక పరిష్కారం అంటూ నెహ్రూకు సాక్షాత్తూ సర్దార్ పటేలే లేఖ రాశారంటూ రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టాల్సి వచ్చింది. వెరసి, భారత గణతంత్రానికి ఆత్మ లాంటి రాజ్యాంగంపై చర్చ పక్కదోవ పట్టి, పార్టీలు బురదజల్లుకొనే ప్రక్రియగా మారిపోయింది. నిజానికి, స్వాతంత్ర్యానంతరం భారతదేశ భవితవ్యమెలా ఉంటుందన్న దానిపై బోలెడన్ని అనుమానాలు, జోస్యాలు వెలువడినా, మన రాజ్యాంగం పటాపంచలు చేసింది. నిజానికి, నవ యువ గణతంత్ర రాజ్యంగా మనం అనేక ఒడుదొడుకులను ఎదుర్కొన్నాం. వాటన్నిటినీ తట్టుకొని నిలవడంలోనూ విజయవంతమయ్యాం. భారత రాజ్యాంగం కాలపరీక్షకు నిలిచి, దేశానికి మూలస్తంభంగా నిలిచింది. ఇవాళ అనేక దేశాల్లో, చివరకు సోకాల్డ్ ప్రజాస్వామ్యాల్లోనూ అధికార బదలాయింపులో పలు సమస్యలను ఎదుర్కొంటున్నా, భారత్‌లో మాత్రం ప్రజాభీష్టాన్ని ప్రతిఫలించే అధికార బదలీ శాంతియుతంగా సాగిపోవడం మన రాజ్యాంగం వేసిన పటిష్ఠమైన పునాదికీ, చూపిన ఆచరణాత్మకమైన మార్గానికీ తార్కాణం. ఈ ఏడున్నర దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో వేర్వేరు రాజకీయ పార్టీలు, కూటములు దేశాన్ని పాలించాయి. 1975లో ఎమర్జెన్సీ విధింపు లాంటి అశనిపాతాలు అడపాదడపా ఎదురైనా, ప్రభుత్వాలన్నీ దేశాన్ని ముందుకే నడిపాయి. క్రియాశీలక సజీవపత్రంగా రాజ్యాంగ రూపకర్తలు సంభావించిన భారత రాజ్యాంగం అంతర్గత సంకల్పబలం, స్థితిస్థాపక చైతన్యంతో నవ భారత అవసరాలకు తగ్గట్టుగా మార్పులతో నిత్య నూతనంగా నిలుస్తూ వచ్చింది. దానికి తగ్గట్టే రాజ్యాంగాన్ని ఇప్పటికి శతాధిక పర్యాయాలు సవరించడం జరిగింది. దేశ సామాజిక, ఆర్థిక ప్రయోజనాలకు తగ్గట్టు దేశం ముందుకు పోయేందుకు అనేక ఏళ్ళుగా భారత రాజ్యాంగం వీలు కల్పిస్తూనే వచ్చింది. అనేక పార్శ్వాలున్న ఈ రాజ్యాంగ ప్రస్థానాన్ని పార్లమెంట్‌లో చర్చిస్తున్నారంటే, భవిష్యత్తుపై దృష్టి సారిస్తారని భావించాం. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదర్శాలు, లక్ష్యాలు సాకారమయ్యేందుకు పథ నిర్దేశం జరుగుతుందని ఆశించాం. భారత స్వాతంత్ర్య శతవర్ష సమారోహం సాగే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎలా తీర్చిదిద్దాలన్న దానిపై మేధా మథనం జరపాలని ఆకాంక్షించాం. ఆ దిశలో సామాన్యుల జీవితాలు మెరుగయ్యేలా లక్షించాల్సింది పోయి విమర్శల పర్వానికే చర్చ పరిమితమైపోవడం శోచనీయం. నిజానికి, ఎవరూ విమర్శలకు అతీతులు కారు. గాంధీ, నెహ్రూలైనా అంతే. వారిని విమర్శించ దలుచుకుంటే నేరుగా విమర్శించవచ్చు. అంతేకానీ, రాజ్యాంగంపై చర్చ పేరిట పరోక్షంగా కొంద రిపై బురద జల్లడం ఏమిటన్నది ఒక వాదన. తాజా చర్చ సందర్భంలో అధికార ఎన్డీఏ వర్గీయులు ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగ నిర్మాతల లక్ష్యాలను తప్పుబడుతున్నారని కూడా ఆరోపణ. అయితే, అసలు భావప్రకటనా స్వేచ్ఛపై సహేతుకమైన పరిమితులు పెట్టవచ్చంటూ తొలి రాజ్యాంగ సవరణ తెచ్చింది కాంగ్రెసే అని బీజేపీ ఎత్తిచూపుతోంది. స్వేచ్ఛ ఉండాలి నిజమే కానీ, అన్ని సమయాల్లోనూ అది నిర్నిబంధమైతే కష్టం గనక సహేతుకమైన పరిమితులు విధించవచ్చని అలా ప్రథమ సవరణతో రాజ్యాంగ రూపకర్తలే దిద్దుబాటు బాట పట్టారన్నది కాంగ్రెస్ వర్గీయుల ప్రతివాదన. రాజ్యాంగ అమలుకు అమృతోత్సవ వేళ చర్చ దాని అమలు తీరుతెన్నులు, భవిష్యత్ సవాళ్ళపైనే సాగాల్సింది. సామూహిక ఆత్మపరిశీలనకు దీన్ని అవకాశంగా మలుచుకోవాల్సింది. కానీ, జరుగుతున్నది వేరు. చర్చంతా రాజకీయ రంగు పులుముకొని, నెహ్రూ కుటుంబం, ఎమర్జెన్సీ, మోదీ సర్కార్ చుట్టూ సాగుతోంది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో అవిశ్వాస తీర్మానంపై చర్చ ఫక్కీలోకి జారిపోయింది. 1975 ఎమర్జెన్సీలోనైనా, ఇప్పుడు 'అప్రకటిత ఎమర్జెన్సీ' ఉందంటున్నా... రెండు సందర్భాల్లో పాలకుల చేతిలో నలిగిపోయింది రాజ్యాంగానికి గుండె లాంటి పౌరుల ప్రాథమిక హక్కులే అని విస్మరించరాదు. ఏళ్ళు గడుస్తున్నకొద్దీ సవాళ్ళు అధికరిస్తున్నాయి. లౌకికవాదం, సమాఖ్య వాదం, న్యాయవ్యవస్థ స్వతంత్రత, దుర్విచక్షణ లేకపోవడం, మైనారిటీల హక్కుల పరిరక్షణ లాంటి రాజ్యాంగ మౌలిక సూత్రాలపైనే ప్రశ్నార్థకాలు పొడసూపుతున్నాయి. సమాన అవకాశాల మాట దేవుడెరుగు, ఆర్థికంగా– సామాజికంగా– లింగపరంగా సమానత్వం సైతం నేటికీ పూజ్యం. అంత రాలు పెరుగుతున్న సమాజంలో అసమానతల నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామా? అన్ని పక్షాలూ ఆత్మావలోకనం చేసుకోవాలి. రాజకీయ పత్రం, దేశ రాజకీయాలకు పునాది అయినప్పటికీ, రాజ్యాంగమనేది అదే సమయంలో రాజకీయాలకు అతీతమైనది. దానిపై చర్చలో ప్రధాని సహా అందరూ సంకుచిత రాజకీయాలకే చోటిస్తే ఇంకేమనాలి? ఈ ధోరణి మారాలి. రాజ్యాంగం ఇన్నేళ్ళుగా జాతికి దిక్సూచిగా నిలిచింది. ప్రభుతకూ, పౌరులకూ ప్రజాస్వామ్య ఫర్మానాగా వెలిగింది. ఆ ఉజ్జ్వల స్ఫూర్తికి కట్టుబడడమే సమస్త సమస్యలకూ పరిష్కారం. సామాన్యుల హక్కులకు శ్రీరామరక్ష.

# 'ఆశ'లెప్పుడు తీరేను!



'ది ఎయిటీన్త్ బ్రూమేర్ లూయిస్ బోనపార్టే' అనే తన గ్రంథం ప్రారంభ వాక్యాలే హెగెల్‌పై వ్యంగ్య బాణాలు సంధిస్తాడు కారల్ మార్క్స్. చరిత్రలో బ్రహ్మాండమైన నిజాలు, వ్యక్తులు రెండుసార్లు పునరావృతమైతా యంటాడు హెగెల్ ఒకానొకచోట. కాని ఆయన రెండు విషయాలు చెప్పటం మరిచిపోయాడంటాడు మార్క్స్. మొదటిసారి ట్రాజెడీగానూ, రెండవసారి ఫార్స్ (ప్రహసనం)గానూ పునరావృతమైతా యంటాడు ఆయన. రాష్ట్రంలో బీఆర్ఎస్ తీరు చూసి, మరీ ముఖ్యంగా ఆశా వర్కర్ల విషయంలో.. కాదు.. కాదు.. "ఆడబిడ్డల" విషయంలో, రైతులు, వారికేసిన సంకెళ్ల విషయంలోనూ బీఆర్ఎస్ వారి మొసలి కన్నీరు చూసి సముద్రాలు చిన్నబుచ్చుకుంటున్నాయి. కల్వకుంట్ల కుటుంబానికి దృగ్గోచరమయ్యే విషయాలన్నీ ఉల్టాగానే ఉన్నట్టున్నాయి. తమ ఏలుబడిలో ఆశాలు (అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్స్) 106 రోజుల సమ్మెను నిర్దాక్షిణ్యంగా అణిచివేసింది కేసీఆర్ అహంకారం. చివరికి వాళ్ళే ఒకడుగు వెనక్కి తగ్గారు. సింగరేణిని బంద్ పెట్టింది నాటి రాష్ట్ర సాధనోద్యమం. ఆర్టీసీ 'ప్రగతి' చక్రాలు నిలిచి పోయాయి. సకల జనుల సమ్మె రాష్ట్ర సాధనను నిజం చేసింది. ఇది వ్యక్తుల కాపాదిస్తే కుదరదు. ఆ తర్వాత కేసీఆర్ అహంకారం రాష్ట్రంలో శ్మశాన శాంతి నెలకొల్పే ప్రయత్నం చేసింది. 2013లో జరగాల్సిన వేతన ఒప్పందం కోసం 2015లో సమ్మె కట్టిన పాపానికి అంతవరకు చంకనెత్తుకున్న సంఘంతో సహా ఆర్టీసీలోని అన్ని కార్మిక సంఘాలనూ ఊడ్చి నేలకేసి కొట్టడమేగాక ఆర్టీసీలో యూనియన్లనే నిషేధించాడాయన. సింగరేణిలో ప్రధాన యూనియన్లను నియంత్రించగలగడం, కాంట్రాక్టు కార్మికులు హక్కులడగకుండా అణిచివేయడంతో కణకణమండే బొగ్గు బావులపై కుండపోతవాన కురిపించాడు. దీనికితోడు ఎర్రజెండాలు పట్టుకుంటే కేసీఆర్ కానడనే మానసిక యుద్ధం నడిపారు సర్పంచ్ మొదలు మంత్రుల స్థాయి వరకు. కింద అసంతృప్తి రాజుకుంది. కార్మికులు నష్టపోతూనే ఉన్నారు. ఏదో ఒక మేర ఇతర వర్గాల ప్రజలూ, ముఖ్యంగా కష్టజీవులు నష్టపోయారు. ఫలితమే 2023 డిసెంబరు 7న కనబడింది. జనం ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో కాంగ్రెస్ పాలనను తెచ్చుకున్నారు. ప్రజల్ని ఏమార్చడంలో ఢక్కామక్కీలు తినున్న ఈ పాలకులు ప్రజలు అప్రమత్తంగా లేకుంటే మతోన్మాద శక్తులు పెరగడానికి సాగుభూమిగా ఉన్న తెలంగాణలో పాగా వేసే ప్రమాదం లేకపోలేదు. యాసంగి దాటిపోతున్నా రుణమాఫీ ఒక కొలిక్కి రాలేదు. పంచపాండవులంటే నాకు తెలీదా అని నాలుగు వేళ్లు చూపి.. చివరికి గుండు సున్నా చుట్టాడట వెనకటికెవరో! 'రైతు భరోసా' బీఆర్ఎస్ కంటే ఎక్కువిస్తామంటే రైతులు ఆశపడ్డారు. బీఆర్ఎస్ కాలంలో అమెరికాలో ఉండే వారికి కూడా అకౌంట్లలో జమ అయ్యింది అన్యాయంగా. వాస్తవ సాగుదారులకే ఇస్తామనడం కూడా న్యాయమేకాని, ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ అసలు ప్రారంభం చేసేదెపుడని రైతాంగం ప్రశ్నిస్తూంది. అవసరమైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లన్నారు, ఇళ్ల స్థలాలన్నారు. నిర్దిష్టంగా ఎన్నిచోట్ల ఎంత మందికిచ్చారో చెప్పగలరా? కేసులన్నీ రద్దుచేస్తున్నామన్నారు. ఇంకా రెండున్నర వేలమందిపై కేసులు అలాగే ఉన్నాయి. ఉపాధి హామీ పనిదినాలు కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తూంటే దానిపై తలుపు చెక్కలెత్తాల్సిందిపోయి తమలపాకులతో, సరసపుమాటలతో కితకితలు పెడితే పనులు కావని 2018 వరకు కేసీఆర్ సర్కారే ఉదాహరణనున్నా పట్టించుకోదలుచుకోలేదో ఏమో! కోటి మంది కార్మికుల వేతనాల పునరుద్ధరణ 2012 నుండి జరగలేదు. కంచెలను ధ్వంసం చేశామనే వారికి ఆర్టీసీలో యూనియన్లను అనుమతించాలనే సోయి లేదనుకోవాలా? లేదా కటకటాల్లో నుండి వాటిని బయటికి ఎందుకు వదలాలనుకుంటున్నారా? 2015 నుండే మోడీ త్రైపాక్షిక ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌కు చెల్లు చీటీ ఇచ్చేసింది. కార్మికులతో, వారి సంఘాలతో చర్చలే లేవు. చూశాము కదా ఢిల్లీ చుట్టూ అంత పెద్ద ఉద్యమం జరిగితే, వెనక్కి తగ్గినట్టే తగ్గి దొడ్డిదోవన ముందుకుపోయే ప్రయత్నం చేస్తోంది మోడీ ప్రభుత్వం. వీటన్నింటిని గమనించి, పోరాటాలను చూసయినా ఏలిన వారు తీరు మార్చుకోవాలి. చచ్చేంత చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం, కార్మికులుగా గుర్తింపు మొదలైన సమస్యలేవీ పరిష్కరించడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు జరుపుతున్న బస్సు జాతాకు ప్రభుత్వం స్పందించాలి. లేదంటే, నిరసనలు, ఆందోళనలు అవిశ్వాసాలై వెల్లువెత్తుతాయి. డిసెంబరు 15న ప్రారంభమైన ఈ బస్సు యాత్ర ఆశాలనే కాక నిరాశలో మగ్గుతున్న "కూడు లేని, గూడు లేని" జనాన్ని ప్రోది చేస్తుందని, చేయాలని ఆశిద్దాం.

# 21వరకే అసెంబ్లీ!

### 15 రోజులు నిర్వహించాలంటూ పట్టు




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈనెల 9న ప్రారంభమై వాయిదా పడిన అసెంబ్లీ సమావేశాలు తిరిగి సోమవారం నుంచి షురూ అయ్యాయి. ఈనెల 21 వరకు కొనసాగనున్నాయి. సోమవారం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరయ్యారు. 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలంటూ బీఆర్ఎస్, బీజేపీ పట్టుబట్టాయి. ప్రభుత్వం మాత్రం శుక్రవారం వరకే సమావేశాలు జరుగుతాయని చెప్పినట్టు తెలిసింది. దీంతో బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశాయి. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసినట్టు బీఆర్ఎస్ ప్రకటించింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీషర్ట్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీశ్‌రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంటసేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్టు తెలిపారు. సభను ముఖ్యమంత్రి నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారనీ, మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని కోరారని చెప్పారు. అయితే, బీఏసీ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీ, గత పదేండ్లలో అందరి ఆలోచనల ప్రకారమే బీఏసీలో చర్చ జరుగుతుందన్నారు. సభ ఎన్ని రోజులు జరపాలనేది స్పీకర్ నిర్ణయమన్నారు. "గత పదేండ్లలో వట్టి చారు బిస్కెట్ తాగి వచ్చారా? ఈ వారం రోజులు సభ జరిగే అవకాశం ఉంటుంది" అని చెప్పారు. స్పీకర్‌ను బీఆర్ఎస్, ఎంఐఎం అవమానించిందని విమర్శించారు.

## మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు : కవిత



హైదరాబాద్, : ఎమ్మెల్సీ కవిత శాసనమండలి మీడియా పాయింట్ వద్ద కీలక కామెంట్స్ చేసారు. మూసి ప్రాజెక్టు పై మేం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలభిస్తుంది. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వము ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం ఉంది మాకు అని ఆమె తెలిపారు. ఇక ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు. అలాగే డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ప్రజలకు పునరావాసం కల్పించిన తరువాత ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలి. మూసి సుందరీకరణకు పేదల ఇల్లు పోతాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపేశారు. ఎస్టీపీలు ఏర్పాటు చేసి మంచి నీటితో మూసీని పారించాలని భావించాము. అయితే మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు అని పేర్కొన్న కవిత.. మూసి పరివాహక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుంది అని స్పష్టం చేసారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై భూ కుంభకోణం ఆరోపణలు చేసిన పుట్ట మధు..!



హైదరాబాద్,:జయశంకర్ భూపాలపల్లి జిల్లా.. పలిమల మండలంలో భారీ భూ కుంభకోణం జరిగింది అంటూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తీవ్ర ఆరోపణలు చేసారు. మంత్రి తమ్ముడి కోసం 300 ఎకరాల భూకుంభకోణం చేశారని పుట్ట మధు పేర్కొన్నారు. 2008 ఏడాదిలో కమాలోద్దీన్ అనే వ్యక్తి ద్వారా పలువురు కాంగ్రెస్ నాయకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే అప్పటి రైతులు ఎదురు తిరిగి.. ఇప్పటివరకు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మంత్రి ఎస్సీ, ఎస్టీల భూములను 200 ఎకరాలు దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించరన్న పుట్ట మధు.. అప్పట్లో రైతులకు పాసు బుక్కులు కూడా ఉన్నాయి. కానీ పలిమెలలో బ్యాక్ వాటర్ రావడంతో అవి పనికిరాకుండా పోయాయి. మంత్రి తమ్ముని కోసం ఓ సిమెంట్ కంపెనీకి భూములను రిజిస్ట్రేషన్ చేశారు. జాగ్రత్తగా రిజిస్ట్రేషన్ ఎమ్మార్వో ఆఫీస్ లో కాకుండా దొంగ దారిలో దక్కన్ సిమెంట్ కి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు పుట్ట మధుకర్.

## షిప్ సీజ్ అంటూ పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు..!




అమరావతి,: గత నెల 29న సీజ్ ద షిప్ అని అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు చేసారు. షిప్ సీజ్ చేయడం కుదరదని ఇన్ డైరెక్ట్ గా చెప్పాడు కాకినాడ కలెక్టర్. ముందు షిప్ లో ఉన్న రేషన్ బియ్యం కిందకి దింపి తర్వాత లోడ్ చేస్తామని చెప్పిన కలెక్టర్.. రేషన్ బియ్యం కిందకి అన్ లోడ్ చేసిన తరువాత షిప్ పై నిర్ణయం తీసుకుంటామని చెప్తున్నారు. అయితే స్టెల్లా ఎల్ పనామా షిప్ లో12 శాంపిల్స్ సేకరించాం. ముందు షిప్ లో 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నాయి అనుకుంటే పరీక్షలు చేసిన తర్వాత 1320 టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్లు తేలింది. ఆ బియ్యం మొదట అన్ లోడ్ చేస్తాము. అసలు ఏ రైస్ మిల్లు నుంచి ఆ బియ్యం వచ్చాయో తేలాలి. ఆ లోడ్ సత్యం బాలాజీ అనే ఎక్సపర్టర్స్ కి చెందినది గా గుర్తించాం అని కాకినాడ కలెక్టర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



హైదరాబాద్,: బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏ లకు బేడీలు వేసాడు తప్పా కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదు. కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడింది. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదు అని అన్నారు. అలాగే నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదు అని తెలిపారు. ఇక టిఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారు. కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు లేవు. కానీ ఇప్పుడు రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి గారు సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్ పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటి అని ప్రశ్నించిన ఆమె.. గతంలో వెల్ లోకి వస్తె సభ నుంచి సస్పెండ్ చేసేవారు. కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలనే వాళ్లు కాలరాస్తున్నారు అని సీతక్క పేర్కొన్నారు.

# పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు



హైదరాబాద్: శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు.క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్శిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికొలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్ )లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు. ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సొనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చి సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు.ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

# వివాదంలో ధన్‌ఖడ్



భారత 14వ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ దేశ రాజకీయాల్లో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. 2022 ఆగస్టు 11న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆయన పాత్రపై అధికారపక్షం నుంచి అనేక ప్రశంసలు, విపక్షాల నుండి విమర్శలు రెండూ వ్యక్తమవుతున్నాయి. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, భారత రాజకీయం రంగంలో అగ్రశ్రేణి ఉపరాష్ట్రపతి పదవికి చేరుకున్న ఆయన జీవిత ప్రయాణం ప్రశంసనీయమైనది. అయితే రాజ్యసభ చైర్మన్‌గా ఆయన ప్రవర్తన, పనితీరు, ముఖ్యంగా పక్షపాత వైఖరి విమర్శకుల పట్ల చూపిన ప్రవర్తన సుదీర్ఘ చర్చలకు దారితీస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని కితానా గ్రామంలో 1951 మే 18న జన్మించిన జగదీప్ ధన్‌ఖడ్ సాధారణ రైతుకుటుంబంలో పుట్టి పెద్దయ్యారు. భౌతిక శాస్త్రంలోనూ, న్యాయశాస్త్రంలో విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన తన న్యాయవాద వృత్తి ద్వారా ప్రసిద్ధి చెందారు. సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్‌గా ఆయన పేరు గడించారు. 1989లో జనతాదళ్ తరపున జున్‌ఝును నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి రాజకీయ జీవితం కొనసాగారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించిన సమయంలో ముఖ్యమంత్రి మమ తా బెనర్జీతో తలెత్తిన ఘర్షణలు ఆయనను బిజెపికి పక్షపాతగా వ్యవహరించారే గానీ, రాజ్యాంగం ప్రకారం నిష్పాక్షికంగా నడచుకోలేదు. ఐ-రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి తగినట్లు అన్ని పార్టీలను సమ దృష్టితో కలుపుకుపోతూ సమతుల్యతను ప్రదర్శించాలి. కానీ ఆయన ప్రవర్తన, పక్షపాత ధోరణి, వివాదాస్పద, ఘర్షణ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ధన్‌ఖడ్‌పై ప్రధాన విమర్శ రాజ్యసభలో ఆయన తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష సభ్యులను మాటిమాటికి అడ్డుకోవడం, వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం, ప్రక్రియాపరమైన నియమాలను ఉపయోగించి చర్చలను మధ్యలోనే నిలిపివేయడం వంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది రాజ్యసభ సమతుల్య స్వభావాన్ని దెబ్బతీస్తుందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా సభ్యులను కూడా ఆయన మాటలతో న్యూనతపరచేవారు. జయాబచన్ సభలో ధన్‌ఖడ్ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చులకన భావాన్ని చూపుతూ కామెంట్ చేయడాన్ని అధికార పక్ష మహిళలతో సహా, ప్రతిపక్ష మహిళా నేతలు తీవ్రంగా నొచ్చుకొని స్పందించారు. ఇలా విపక్ష నేతల పట్ల వ్యక్తిగతంగా, దురుసుగా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు చాలా సార్లు వివాదాస్పదం అయ్యాయి. చాలా మంది ఆయన మాటలకు బాధపడ్డారు. పదవికి తగిన హుందాతనాన్ని నిలబెట్టుకోలేకపోయారు అనే విమర్శలు విపక్షాల నుండి వచ్చాయి. ఆయన విమర్శలు అవమానకరంగా ఉంటాయి అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది రాజ్యసభ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా పార్లమెంటరీ వ్యవస్థకు తగదని అనేకులు విమర్శిస్తున్నారు. మానసికంగా అసహనంగా ఉంటారు. తరచూ ఆవేశపడిపోతూ ఉంటారు. ప్రతి విషయంలో ఆత్రుత కనిపిస్తుంది. నలుగురి దృష్టిలో పడాలనే వాంఛ బలంగా కనిపిస్తుంది. ధన్‌ఖడ్ వాదనలో తరచూ వివాదాస్పద ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రతి విషయంలో తన వాదమే నెగ్గాలి అనే పంతం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన ముఖ్యమంత్రి మమతతో వ్యవహరించిన ఘర్షణాత్మక తీరు ఇదే తరహాలో కనిపించింది. ఇప్పుడు అది రాజ్యసభ నిర్వహణలోనూ కొనసాగుతోందని విమర్శల అభిప్రాయం. రాజ్యసభ చైర్మన్‌గా ఉంటూ కూడా రాజకీయపరంగా, ఆయన బిజెపికి అత్యంత దగ్గరగా ఉండటం ప్రతిపక్షాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక రాజ్యాంగ పదవిని అధిష్టించిన నాయకుడు ఇలా పార్టీ విధానాలకు అనుకూలంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్టతను దెబ్బతీయగలదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ధన్‌ఖడ్ ప్రవర్తన భారత పార్లమెంటరీ వ్యవస్థలో వస్తున్న మార్పులను హైలైట్ చేస్తోంది. రాజ్యసభ చర్చలు ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని మరింత బలపరిచేలా ధన్‌ఖడ్ వైఖరి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గా వ్యవహరించిన తీరు విమర్శలకు గురవుతోంది. ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించడం, పార్టీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యసభకు అవసరమైన గౌరవం, సమతుల్యతను ఆయన పరిరక్షిస్తారా లేదా పార్టీ విధానాలకు మాత్రమే తలవంచుతారా అనేది ఆయన వారసత్వం నిర్ణయిస్తుంది. ఆయన వైఖరికి బాధలు పడిన విపక్షాలు చరిత్రలో మొదటిసారి అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకులు దేశానికి అత్యంత అవసరం. ధన్‌ఖడ్ వ్యవహారం ఈ విషయంలో నిరంతరం ఆక్షేపణా దృష్టిని ఆకర్షించే అంశంగా మిగులుతుంది.

# ఈశాన్యంలో పర్యాటకానికి భారీ సవాళ్లు




పర్యాటకం నిస్సందేహంగా ప్రపంచంలో అతిపెద్ద, వేగంగా వృద్ధి చెందుతున్న పరిశ్రమ. ఆర్థిక అభివృద్ధి విస్తరణకు ఉద్యోగాల కల్పన ద్వారా ఆదాయం, పంపిణీలో అసమానతల తగ్గింపునకు పర్యాటకానికి గల సత్తాను గుర్తించి చాలా వరకు ప్రభుత్వాలు దానిని ప్రోత్సహిస్తుంటాయి. ఈశాన్య భారతంలో రెవెన్యూ సాధనకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ప్రధాన రంగంగా పర్యాటకానికి నిధులు సమకూరుస్తున్నారు. ఈశాన్యంలో ప్రతిపాదిత థాయ్ పెట్టుబడిలో ప్రధాన ప్రోత్సాహక రంగాల్లో ఒకటిగా పర్యాటకం స్థానం పొందింది. ఈశాన్యంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు ప్రోత్సహించడం, 'లుక్ ఈస్ట్ పాలసీ' (ఎల్‌ఇపి తూర్పు వైపు దృష్టి) ప్రధానంగా ఆస్కారం ఇచ్చే ప్రాంతంగా ప్రచారం చేయడం అనే రెండు అంచెల లక్షాలతో కేంద్ర ప్రభుత్వం ఈశాన్యంలోని రాష్ట్ర ప్రభుత్వాలు విధానపరమైన పలు చర్యలు తీసుకున్నాయి. సర్క్యూట్లు, మార్కెటింగ్ పటిష్టత వంటి రాష్ట్రాల మధ్య, అంతర్ రాష్ట్ర పర్యాటక ప్రణాళికల సమన్వయానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యంతో ఈశాన్య రాష్ట్రాల పర్యాటక ఫోరమ్ (ఎన్‌ఇఎస్‌టి నెస్ట్)ను ఈశాన్య మండలి (ఎన్‌ఇసి) 2008లో ఏర్పాటు చేసింది. ఈశాన్య భారతంలోని విభిన్న సంస్కృతులు, భాష, కళ, సంగీతం, ఆహార్యం, పండుగలు, మతం, జంతుజాలం, వృక్షజాలం ప్రపంచం అంతటి నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. ప్రకృతి రమణీయకతకు అది పేరొందిన ప్రాంతం, ప్రపంచంలో సంపన్న జీవభౌగోళిక ప్రాంతాల్లో ఒకదాని మధ్యలో అది ఉంది. అది ఆర్థిక వనరుల ఖజానా కూడా. దానికి సాంస్కృతిక, జాతిపరమైన వారసత్వ సంపద ఉంది. దానితో అది పర్యాటకులకు ప్రీతిపాత్రమైన ప్రదేశం అవుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఆదాయం, ఉపాధి అవకాశాల కల్పనకు పర్యాటకానికి ఇతోధిక శక్తి ఉన్నది. ఈశాన్య భారతం కేవలం జంతుజాలం, వృక్షజాలం సమ్మిశ్రమంగానే కాకుండా జీవ వైవిధ్యంలో అసాధారణంగా సుసంపన్నం కావడం కూడా అందుకు కారణం. అంతేకాకుండా, ఈశాన్యంలోని వివిధ ప్రదేశాల్లో వన్యప్రాణి అభయారణ్యాలు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించగలవు. పర్యాటక పరిశ్రమ పరంగా ఆర్థిక అభివృద్ధికి విశేష అవకాశాన్ని కాపాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఈ రంగం ప్రాధాన్యాన్ని అన్వేషించడం ఒక సవాల్. ఈశాన్య భారతానికి సంబంధించి, ఈ ప్రాంతానికి సాంస్కృతిక వారసత్వ సంపద, ప్రకృతి రమణీయకతతో పర్యాటకానికి అపార అవకాశం ఉన్నప్పటికీ పర్యాటకం అభివృద్ధికి సరైన చొరవ ఇంత వరకు తీసుకోలేదు. ఈశాన్య ప్రాంతంలో పర్యాటక ప్రోత్సాహానికి ఒక సమీకృత దృక్పథం తక్షణావసరం. సమర్థమైన, సముచిత అనుసంధానం ఒక పర్యాటక ప్రదేశం అభివృద్ధికి ముఖ్యమైన అంశాల్లో ఒకటి. ఇందు నిమిత్తం, భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఆర్‌సిఎస్‌ఉడాన్ పథకాన్ని ప్రారంభించింది. అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రాంతీయ గగనయాన అనుసంధానానికి వీలు కల్పించడం/ పటిష్టం చేయడం దాని ప్రాథమిక లక్ష్యం. దిగ్గజ ప్రదేశాలు సహా ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలకు అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచే ధ్యేయంతో చాంపియన్ సర్వీస్ సెక్టార్ స్కీమ్ (సిఎస్‌ఎస్‌ఎస్) కింద సాధ్యత లోటు నిధుల భర్తీ (విజిఎఫ్) రూపంలో ఆర్థిక సహాయం అందజేయడానికి పౌర విమానయాన మంత్రిత్వశాఖతో పర్యాటక మంత్రిత్వశాఖ సహకరించుకుంటున్నది. అయితే, ఈ పథకాలు సరిగ్గా పని చేయడం లేదు. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్ సమీపంలోని పక్యాంగ్ విమానాశ్రయం 4646 అడుగుల ఎత్తులో గ్యాంగ్‌టక్‌కు దాదాపు 31 కి.మీ దూరంలో ఉన్నది. పక్యాంగ్ విమానాశ్రయం భారత్‌లోని అత్యంత ఎత్తైన ఐదు విమానాశ్రయాల్లో ఒకటి. అది ఈశాన్య భారతంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమైన తొలి హరిత విమానాశ్రయం కూడా. సిక్కిం రాష్ట్రంలోని ఏకైక విమానాశ్రయం అది. ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్భాటం గా 2018 సెప్టెంబర్ 24న ఆ విమానాశ్రయానికి ప్రారంభోత్సవం చేశారు. అయితే, దృశ్యమాన విమాన నిబంధనావళి (విఎఫ్‌ఆర్) విమానాశ్రయంగా ప్రణాళిక రచన, రూపకల్పన చేసినప్పటికీ తెలిసిన వాతావరణ పరిస్థితుల కారణంగా వాణిజ్య విమాన సర్వీసులకు అంతరాయం కలుగుతోంది. నిర్వాసితులైన స్థానిక గ్రామస్థుల ఆందోళన, విమానం తిరిగే ప్రదేశం సమస్యలతో పాటు ఆ దృశ్యమాన సమస్యల కారణంగా మొత్తం ప్రాజెక్టు వృథా ప్రయాసగా మారింది. పర్యాటకం అభివృద్ధికి అనుసంధానం ఒక ప్రధాన అంశం. కానీ స్థానిక సమాజాల ప్రమేయానికి అవకాశం కల్పించడం మరింత ముఖ్యం. పర్యాటక, పౌర విమానయాన శాఖ గణాంకాల ప్రకారం, గత మార్చి 31 వరకు సిక్కిం రికార్డు స్థాయిలో 2,90,401 మంది పర్యాటకులను స్వాగతించింది. వారిలో 2,56,537 మంది దేశీయ అతిథులు కాగా, 30,864 మంది విదేశీ సందర్శకులు. 2023 అక్టోబర్‌లో విధ్వంసకర ఆకస్మిక వరదల వల్ల అపారంగా నష్టపోయిన సిక్కిం అతిథేయ పరిశ్రమ పునర్నిర్మాణానికి ఈ పెరుగుదలను ఒక కారణంగా పేర్కొన్నారు. ఈశాన్య భారతం రమణీయకత అన్వేషణకు నదీ విహారయాత్రను ఒక విలక్షణ, విశ్రాంతికర మార్గం, ప్రకృతి ప్రేమికులు, సాహసాభిలాషులకు ప్రముఖమైన నదీ విహారయాత్ర ప్రదేశాలు అనేకం ఈ ప్రాంతంలో ఉన్నాయి. బ్రహ్మపుత్ర నదీ విహారయాత్ర పర్యాటకులకు బాగా ఇష్టమైనది. దీనిని ప్రపంచంలో అత్యంత రమణీయమైన నదీ విహార యాత్రల్లో ఒకటిగా పరిగణిస్తుంటారు. ఈ విహారయాత్ర అసోం మధ్య భాగంలో మిమ్మల్ని తీసుకువెళుతుంది. మీరు ఈ ప్రాంత వారసత్వ సంపదను అన్వేషించగలరు. తేయాకు తోటలు సందర్శించగలరు, స్థానిక జీవన విధానాన్ని అనుభవించగలరు. మీరు ఒంటికొమ్ము ఖడ్గమృగాలు, ఏనుగులు, పులులు సహా ఈ ప్రాంతంలోని సుప్రసిద్ధ వన్యప్రాణులు కొన్నిటిని మీరు చూడగలరు. ప్రపంచంలో అత్యంత సుదీర్ఘ నదీ విహారయాత్ర గంగా విలాస్. ఇది ఉత్తరప్రదేశ్‌లోని కాశీ నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని దిబ్రూగఢ్ వరకు ఉత్సుకత కలిగించే 3,200 కిమీ దూరం సాగుతుంది. గంగా విలాస్ నదీ విహార యాత్ర టిక్కెట్ ధర మొత్తం 51 రోజుల ప్రయాణానికి ప్రయాణికునికి రూ. 50 నుంచి రూ. 55 లక్షల వరకు ఉంది. రోజుకు గంగా విలాస్ విహారయాత్ర టిక్కెట్ ధర పర్యాటకునికి సుమారు రూ.25 వేల నుంచి రూ. 50 వేల వరకు ఉంది. లగ్జరీ విహారయాత్రను అంతర లగ్జరీ రివర్ క్రూజెస్ నిర్వహిస్తుండడం ఇందుకు కారణం. అటువంటి అధిక ధర పర్యాటక కార్యక్రమం స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయకపోవచ్చునని, ఉపాధి కల్పించకపోవచ్చునని విమర్శకులు అంటున్నారు. అటువంటి విహారయాత్ర సాధ్యతనూ ప్రశ్నిస్తున్నారు. నాగాలాండ్ పర్వతసానువుల్లో నడక నుంచి త్రిపురలోని పురాతన శిథిలాలను అన్వేషించడం వరకు ఈశాన్య భారతంలో విలక్షణమైన, సంప్రదాయేతర అనుభవాలు పుష్కలంగా ఉంటాయి. కొన్ని ఇతర సంప్రదాయేతర పర్యాటక విశేషాలు. ఎగువ అసోం అత్యంత నాణ్యమైన టీకి ప్రసిద్ధి, అది దిబ్రూగఢ్, తీన్‌సుకియా, జోర్హాట్ టీ ఎస్టేట్‌ల అన్వేషణకు సందర్శకులకు అవకాశం కల్పిస్తుంది. ఎగువ అసోంలో సందర్శించదగిన కొన్ని పాప్యులర్ టీ ఎస్టేట్‌లలో మనోహరి టీ ఎస్టేట్, మన్‌కోట్ట టీ ఎస్టేట్, నాందంగ్ టీ ఎస్టేట్, దెహింగ్ టీ ఎస్టేట్ ఉన్నాయి. దిబ్రూగఢ్ టీ ఎస్టేట్ అసోంలో ఉన్న చారిత్రక టీ ఉద్యానం. అది భారత్‌లోని అత్యంత ప్రాచీన టీ ఎస్టేట్‌లలో ఒకటి. దిగువ అసోం సుప్రసిద్ధ బార్పేట, గోల్పార తేయాకు తోటలు సహా పెక్కు టీ ఎస్టేట్‌లకు నెలవు. సందర్శకులు మార్గనిర్దేశక తేయాకు తోటల్లో పర్యటించవచ్చు, ఈ ప్రాంతంలోని టీ చరిత్ర తెలుసుకోవచ్చు, వివిధ రకాల టీల రుచి చూడవచ్చు. హల్మరి టీ ఎస్టేట్, మానస్ నేషనల్ పార్క్ కూడా దిగువ అసోంలో పాప్యులర్ పర్యాటక ప్రదేశాలు. అంబికానగర్ టీ ఎస్టేట్, ఖుబన్ లోయ టీ ఎస్టేట్ కచార్‌లో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. త్రిపురేశ్వరి టీ ఎస్టేట్, హీరాచెర్ర టీ ఎస్టేట్ త్రిపురలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. మావ్లిన్‌గోట్ టీ ఎస్టేట్, లకీర్‌స్యూ టీ ఎస్టేట్ మేఘాలయలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. ఇక తెమి టీ ఎస్టేట్ సిక్కిం రాష్ట్రంలో గల ప్రకృతి రామణీయకత గల తేయాకు తోట. ఆ తోట ఎక్కువ నాణ్యమైన టీకి ప్రసిద్ధి, సందర్శకులు తేయాకు తోటల్లో మార్గనిర్దేశక పర్యటనలు జరిపేందుకు అవకాశం కలిగిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. సందర్శకులు నేరుగా ఎస్టేట్ నుంచి టీ కొనవచ్చు, ఆన్‌సైట్ గెస్ట్ హౌస్‌లో బస చేయవచ్చు. టీ పర్యాటకం వృద్ధి చెందుతున్న పరిశ్రమ, సందర్శకులకు తేయాకు తోటల అన్వేషణకు అవకాశం కల్పిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ నేర్చుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. విలక్షణమైన, ప్రకృతి రమణీయకత ప్రదేశాలు అనేకం ఉన్నప్పటికీ దేశంలోని ఈశాన్య ప్రాంతం భారత్‌లో ఇప్పటికీ అత్యల్పంగా సందర్శిస్తున్న ప్రదేశంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేస్తున్నా, ప్రోత్సహిస్తున్నా, మార్కెటింగ్ చేస్తున్నా, రాష్ట్రాల్లో ప్రదర్శనలు, పర్యాటకం అభివృద్ధి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పత్రం భారత ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకాన్ని పరిశీలిస్తోంది.

పర్యాటకుల రాక అసోంలో అధికంగాను, నాగాలాండ్‌లో తక్కువగా ఉన్నట్లు విదితం అవుతోంది. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో పర్యాటక రంగాల వాటా అసోంలో అధికంగా ఉన్నది.పర్యాటకుల రాక వృద్ధి రేటుకు సంబంధించినంత వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లో వృద్ధి రేటు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 55 శాతం అధికంగా ఉన్నది. పర్యాటక జనాభా సాంద్రత (డిటిపి), తలసరి పర్యాటకుల రాక (పిసిటి) సిక్కింలో వరుసగా 101.57 శాతం, 1.19 శాతం అధికంగా, నాగాలాండ్‌లో 1.35 శాతం, 0.01 శాతం కనిష్ఠంగా ఉన్నాయి. ఈశాన్య పర్యాటకం అభివృద్ధికి, రాష్ట్రాల మధ్య సమానంగా లేని ప్రదర్శనకు ప్రధాన అవరోధాలు అనేక ఈశాన్య రాష్ట్రాల్లో తగినన్ని నిధులు లేకపోవడం, మౌలిక వసతులు, రవాణా కొరత, ప్రత్యామ్నాయ రవాణా వనరుల కొరత, మార్కెటింగ్, సరిహద్దు సమస్యలు, ఉగ్రవాద ప్రభావం, పర్మిట్ వ్యవధి, ఇన్నర్ లైన్ పర్మిట్. పర్యాటకం అభివృద్ధి కోసం అవరోధాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.



# పల్చటి చీర కట్టులో అందాల క్లీవేజ్ షో



టాలీవుడ్‌లో వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కంచె' సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని సొంతం చేసుకున్నా అదృష్టం కలిసి రాకపోవడంతో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కలేదు. బాలకృష్ణ వంటి బడా హీరోతో సినిమా చేసినా అది ఆమె కెరీర్‌ను మలుపు తిప్పలేక పోయింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అవుతున్నా ఈ అమ్మడు ఇంకా ఆఫర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతున్నాయి. కంచె సినిమా తర్వాత ఈ అమ్మడు చేసిన సినిమాల్లో కొన్ని కమర్షియల్‌గా హిట్ అయినా కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయినా తన అందం వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటూ ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా అదే అందంతో ముద్దుగుమ్మ ప్రగ్యా ముద్దుగా కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈమె అందం కారణంగానే ఇప్పటికీ ఆఫర్లు వస్తున్నాయని, లక్ కలిసి వస్తే ముందు ముందు అయినా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంటుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందం ఉన్నా కాస్త ఎత్తు ఎక్కువ ఉండటం వల్ల కొందరు హీరోలు ఈమెను దూరం పెడుతున్నారు అనేది కొందరి అభిప్రాయం. ఏది ఏమైనా ఇంతటి అందాలకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనేది అభిమానుల అభిప్రాయం. సోషల్ మీడియాలో తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. అందాల ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి క్లీ వేజ్ షోతో ఫోటోలను షేర్ చేసింది. పల్చటి చీర కట్టులో క్లీ వేజ్ షో తో కవ్విస్తున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ ఫోటోలో సోషల్ మీడియాలో మరో సారి వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్ గతంలో పలు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది, చీర కట్టు ఫోటోలతో కన్నుల విందు చేసింది. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందాల ఆరబోత చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. పల్చటి చీర కట్టులో భలే ఉంది అంటూ ప్రతి ఒక్కరితోనూ ప్రశంసలు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలకృష్ణతో చేస్తున్న డాకు మహారాజ్ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరోసారి బాలయ్యతో కలిసి ప్రగ్యా విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.

## బ్లాక్ డ్రెస్‌లో అందాల సికిందర్ క్లీవేజ్‌షో!



యే మేరి లైఫ్ హై టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్‌గా కెరీర్ ఆరంభంలో కొన్ని సినిమాలు చేసినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావంను చూపించలేదు. పైగా నటిగా సినిమాలతో కంటే ఈమెకు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఎక్కువ శాతం ఈమె సినిమాలు చేయకుండా సీరియల్స్ చేస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో ఈమెకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా షామా సికిందర్ గురించిన చర్చ జరుగుతూ ఉంటుంది. వయసు పెరిగినా ఈమె అందం తగ్గకుండా మరింత పెరిగిందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. 1998లో ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించి నిర్మించిన ప్రేమ్ ఆగ్గన్‌తో 16 ఏళ్ల వయసులోనే షామా సికిందర్ హిందీ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సినిమాల్లో ఆఫర్ల కోసం చాలానే ప్రయత్నాలు చేసిన షామా సికిందర్ బుల్లి తెర ద్వారా వచ్చిన ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుంది. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా ఎక్కువ గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు, వీడియోలు ఎప్పుడూ వైరల్ అవుతున్నాయి. ఈమెకు బాలీవుడ్ నుంచి చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా వాటిపై ఆసక్తి చూపించకుండా కెరీర్‌లో ముందుకు సాగడం కోసం టీవీ సిరీస్‌లను ఎంపిక చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ముద్దుగుమ్మ షామా సికిందర్ ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలను షేర్ చేసింది. తన అందమైన ఫోటోలను షామా సికిందర్ రెగ్యులర్‌గా షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉంటాయి. అయితే ఈ సారి మాత్రం అంతకు మించి అందంగా ఈ బ్లాక్ డ్రెస్‌లో ఉందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. మరోసారి ఈమె వైరల్ అవుతోంది. అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో ఉండే షామా సికిందర్‌కి ఇప్పటికీ సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు వస్తున్నాయి. అయితే ఆమె మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేయకూడదని భావిస్తుంది. పెద్ద హీరోల సినిమాల్లో, క్రేజీ సినిమాల్లో నటించాలని ఈ అమ్మడు కోరుకుంటుంది. అందుకే ఈమధ్య కాలంంలో ఈమె సినిమాలకు ఓకే చెప్పలేదు. ఇంత అందంను వెండి తెరపై చూడాలని చాలా మంది అనుకుంటూ ఉన్నారు. మరి ముందు ముందు అయినా షామా సికిందర్ కోరుకునే స్థాయి సినిమా ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి.




## రష్మిక మందన్న.. ది మాఫియా క్వీన్

పుష్ప2 లో రూపం, ఆహార్యానికి భిన్నమైన రూపం, ఆహార్యంతో ఇప్పుడు రష్మిక మందన్న కాస్మోపాలిటన్ కవర్ పేజీపై దర్శనమిచ్చింది. "రష్మిక- ది రెబల్ క్వీన్... రష్మిక- ది మాఫియా క్వీన్.." అని పోలిక చెప్పాల్సి వస్తోంది ఈ ముఖచిత్రం చూశాక. కొత్త సోఫాలో స్ట్రైకింగ్ ఫోజ్‌లతో క్వీన్ ని తలపిస్తున్న రష్మికలో రెబలిజం కూడా కనిపిస్తోంది. యాధృచ్ఛికంగా పుష్ప చిత్రంలోను రష్మిక రెబల్ వైఫ్‌గానే కనిపించింది. పుష్పరాజ్ ని గదిలోనికి లాక్కెళ్లి రెచ్చిపోయే రసికరాణిగా, పది మందిలో భర్తను చులకన చేస్తుంటే చూడలేక చెడామడా విరుచుకుపడే ఆలిగా రష్మిక నటనను ప్రేక్షకులు అంత తేలిగ్గా మర్చిపోలేదు. తన అందంతోనే కాదు.. ప్రతిభతోను నేషనల్ క్రష్ అనే బిరుదుకు సరితూగుతానని నిరూపించింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కథానాయికలకు అరుదుగానే అవకాశం లభిస్తుంది. ఇప్పుడు రష్మిక ఆ అవకాశాన్ని వందశాతం సద్వినియోగం చేసుకుని దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెంచుకుంది. కాస్మోపాలిటన్ కవర్ పేజీపై రష్మిక రెబల్ క్వీన్ లుక్ ప్రస్తుతం అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. రష్మిక మందన్న దేశంలోని అత్యంత ప్రతిభావంతమైన, బహుముఖ నటప్రదర్శకులలో ఒకరు. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్లను అందుకున్నారు..అని కాస్మోపాలిటన్ ప్రశంసించింది. నవంబర్-డిసెంబర్ కవర్ స్టార్ 28ఏళ్ల రష్మిక మందన్న అంటూ మ్యాగజైన్ ప్రత్యేక కథనం ప్రచురించింది. తాను నటి కావడం అన్నది విధి రాత అని రష్మిక మందన్న ఈ సందర్భంగా కాస్మోపాలిటన్ తో అన్నారు. నేను విధి రాతను అనుసరించే వ్యక్తిని. వాస్తవానికి జీవితంలో నేను నటిని కావాలనుకున్న దశలు ఉన్నాయి.. కానీ అది ఒక అవకాశం అని నేను ఎప్పుడూ అనుకోలేదు. "నా జీవితంలో ఏది వచ్చినా అందులో నేను అత్యుత్తమంగా ఉండాలి" అని అనుకున్నాను. ఈ రోజు నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది విధి. ఇది చాలా ఓపికగా కష్టపడితే సాధ్యమైనది. సరిహద్దులను దాటి ప్రతిరోజూ నేర్చుకోవడం..నటిగా నా నైపుణ్యాన్ని గౌరవించుకోవడంతో వచ్చింది. కాబట్టి నేను విధిని నమ్ముతున్నాను. కోరుకున్న దాని కోసం నేను కష్టపడి పనిచేస్తాను.. అని రష్మిక వెల్లడించింది. ప్రస్తుతం రష్మిక కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. పుష్ప 3లో రష్మిక లుక్ లో ఈ రేంజు మేకోవర్ కనిపిస్తుందేమో చూడాలి. పుష్పరాజ్ రేంజ్ మూడో భాగం(పుష్ప 3)లో మరింత పెరుగుతుంది గనుక... అక్కడ శ్రీవల్లి లుక్ కూడా మారిపోతుందేమో?

## ఏడు ఏళ్ల క్రితం మహేష్, సీతూపాప



సూపర్ స్టార్ మహేష్ బాబు సూపర్ కిడ్ సితార ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూనే ఉంటాయి. సితార చిన్నప్పటి నుంచి చాలా యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఏదైనా ఈవెంట్‌లో పాల్గొన్న సమయంలో అయినా, తండ్రితో పర్సనల్ టూర్‌ల్లో అయినా సితార ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షించేవి అనడంలో సందేహం లేదు. అలాంటి సితార ఇప్పుడు పెద్ద పాప అయ్యింది. పెద్ద అయ్యాక తన ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది. తన తండ్రికి సంబంధించిన సినిమాలను అప్పుడప్పుడు ప్రమోట్ చేయడం ద్వారా సితార వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఇప్పుడు ఒక పాత ఫోటోతో సితార తండ్రితో కలిసి వార్తల్లో నిలిచింది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్ తాజాగా ఎక్స్‌లో మహేష్‌బాబు, సితారల యొక్క పాత ఫోటోను షేర్ చేశారు. దాదాపు ఏడు సంవత్సరాల క్రితం తీసిన ఫోటోగా తెలుస్తోంది. బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్న ఈ ఫోటోలో సితార ను చూస్తూ ఉంటే ముద్దు వస్తుందని చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఎంత క్యూట్‌గా ఉందో అంటూ సీతూ పాప గురించి పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పుడూ తండ్రితో ఉంటూ ముసిముసి నవ్వులతో చుట్టుపక్కల వాతావరణంను ఆహ్లాదకరంగా మార్చే సితార ను ఈ ఫోటోలో చూసి అప్పుడే సీతూ పాప ఎంత పెద్దది అయ్యిందని అంటున్నారు. ఎన్నో సూపర్ హిట్, సెన్సేషనల్ మూవీస్‌కి సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన సంతోష్ శివన్ ఏడు సంవత్సరాల క్రితం వచ్చిన మహేష్ బాబు స్పైడర్ సినిమాకు వర్క్ చేశాడు. ఆ సమయంలో మహేష్ బాబు, సితారలను ఆన్ లొకేషన్ లేదా మరేదైనా సందర్భంలో సంతోష్ శివన్ ఈ ఫోటో తీసి ఉంటాడు. ఇప్పుడు ఆ ఫోటో తనకు కనిపించడంతో సోషల్ మీడియాలో షేర్ చేసి ఉంటాడు. మొత్తానికి మహేష్ బాబు ఫ్యాన్స్‌ను మెప్పించే విధంగా సితారతో ఉన్న మహేష్ బాబు ఫోటోను షేర్ చేయడం ద్వారా సంతోష్ శివన్ వార్తల్లో నిలిచాడు. ఆయనకు సూపర్ స్టార్ ఫ్యాన్స్ కృతజ్ఞతలు తెలియజేస్తూ మరిన్ని మెమోరబుల్ ఫోటోలను షేర్ చేయాలని కోరుకుంటున్నారు. ఇక మహేష్ బాబు సినిమాల విషయానికి వస్తే త్వరలోనే రాజమౌళి సినిమా ప్రారంభం కాబోతుంది. ఈ ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాతో వచ్చిన మహేష్ బాబు గత ఏడాది కాలంగా గడ్డం, జుట్టు పెంచుకుని ఖాళీగానే ఉన్నాడు. అయితే ఈ సమయంలో ఆయన రాజమౌళి సినిమా యొక్క స్క్రిప్ట్ చర్చల్లో, వర్క్ షాప్‌లోనూ పాల్గొన్నారని తెలుస్తోంది. వచ్చే ఏడాదిలో సినిమాను మొదలు పెడితే పాన్ వరల్డ్ స్థాయిలో 2026లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా ఈసారి హద్దులు దాటి విదేశాల వరకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296